## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు

# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక

## రిపోర్టర్లు కావలెను

పాఠకుల్యడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా పాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, వల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :

9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 88 ఎడిటర్ :పెనుగొండ సతీష్ ఆదివారం 9 నవంబర్ 2025 పేజీలు 8 వెల 5.00

# వేడెక్కుతున్న బీహార్ ఎన్నికల ప్రచారం

- బీహార్ చేపల కోసం పెద్దపెద్ద వాళ్లు వస్తున్నారు
- రాహుల్ చేపలవేటపై మోడీ వ్యంగ్యాస్త్రాలు




(ఆకాంక్ష న్యూస్)

పాట్నా, నవంబర్ 8 : బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికార, విపక్ష పార్టీలు పదునైన వ్యాఖ్యలతో విమర్శలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల చేపలవేట కోసం మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగారు. దానిని ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బిహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. బిహార్‌లో చేపలు పట్టడానికి ఇప్పుడు పెద్దపెద్ద వాళ్లు వస్తున్నారని, కొందరు ఎన్నికల్లో మునిగిపోయేందుకు ప్రాక్టీస్ చేస్తున్నారని ప్రధాని మోడీ ఛలోక్తులు విసిరారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఇటీవల బిహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు బెగుసరాయి జిల్లాలో మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగడం, చేపలు పట్టడంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లోని సీతామర్హిలో శనివారం నాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, ఒకానొక సమయంలో బిహార్ ఇతర రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా

2లో

# రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ

- శుభాకాంక్షలు తెలిపిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ
- రాజకీయా నేతలు, సినీ, క్రీడా ప్రముఖులు విష్





(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, నవంబర్ 8 : తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు 56వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు చెబుతున్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ .. తెలంగాణ సీఎం కు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ ఆయు ఆరోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ట్వీట్ చేశారు. అటు రేవంత్ రెడ్డి రాజకీయ గురువు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు రేవంత్ రెడ్డికి ఎక్స్ వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ మంత్రి నారా లోకేష్ బర్త్ డే విషెస్ తెలియజేసారు. అటు సినీ రంగం నుంచి మాజీ కేంద్ర మంత్రి మెగాస్టార్ చిరంజీవి రేవంత్

2లో

# రేవంత్ భాష వీధి రౌడీలా ఉంది

- ఫీజు బకాయిలు చెల్లించకుండా బెదిరింపులా?
- యాజమాన్యాలను బెదిరించే ధోరణిలో ప్రభుత్వం
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శ



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 8 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలను "తాట తీస్తా, తొక్కుతా" అంటూ సీఎం హెచ్చరించడాన్ని ఆమె తప్పుబట్టారు. సీఎం వాడిన భాష వీధి రౌడీలు కూడా సిగ్గుపడేలా ఉందని ఘాటుగా విమర్శించారు. 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన కవిత, హన్మకొండలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతోనే కాలేజీ యాజమాన్యాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. మాట తప్పింది మీరు.

2లో




# జూబ్లీహిల్స్ పరిధిలో పోలీస్ ఆంక్షలు

- ప్రకటన జారీచేసిన కమిషనర్ సజ్జన్నార్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 8 : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ దృష్ట్యా ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఆదివారం సాయంత్రం నుంచి పోలింగ్ జరుగనున్న మంగళవారం సాయంత్రం వరకు అమల్లో ఉంటాయి. ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గం పరిధిలో 9వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటల

2లో

# బిజెపికి ఎల్లవేళలా ప్రవాసుల ఆదరణ

- జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ అండగా నిలవాలి
- కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్



(ఆకాంక్ష న్యూస్)


హైదరాబాద్, నవంబర్ 8 : ఇద్దరు సభ్యుల బీజేపీ.. ఇప్పుడు దేశంలోనే ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీగా నిలవడంలో ప్రవాసీల పాత్ర మరువరానిదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్థిరపడిన ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులతో కలిసి భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా ఆత్మీయ సమ్మేళనాన్ని సోమాజిగూడలోని ఓ హోటల్‌లో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలాడించడంలో ప్రవాసీలు అత్యంత కీలక పాత్ర పోషించారన్నారు. ఎన్నో ఉద్యమాల తరువాత తెలంగాణ పుట్టిందన్న ఆయన పదేళ్ల పాటు కుటుంబ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందన్నారు. అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ఎంఐఎంతో ఒప్పందాలు చేసుకుని తమ ప్రభుత్వాలను నడిపాయని ఆరోపించారు. నవీన్ యాదవ్ అప్పుడు ఎంఐఎం.. ఇప్పుడు కాంగ్రెస్ తరఫున పోటీపడుతున్నాడని, ఈ పార్టీల ఒప్పందం ఎలా

2లో

## ఎమ్మెల్యే కొడుకుకు పోలీస్ కాన్వాయ్‌తో

# గ్రౌండ్ కి వెళ్లి ఎస్సై క్రికెట్ ఆడతారా

- ఎన్నికల అఫిడవిట్ లో 4 కోట్లు చూపించి 25 కోట్లతో గుడి ఎలా కట్టిస్తున్నారు
- ఎమ్మెల్యే మీ ప్రమేయం లేకపోతే తడి బట్టలతో పోచమ్మ గుడికి రండి
- గుడి నిర్మాణాలను ఏటీఎం కార్డుల వాడుకుంటున్నారు
- అధికార పార్టీకి తొత్తులుగా మారి కొంత మంది పోలీసులు యూనిఫాం పరువు తీస్తున్నారు
- మీడియా సమావేశంలో బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి




గోదావరిఖని. నవంబర్ 08(ఆకాంక్ష) : రామగుండం కమిషనరేట్ పరిధిలోని ఓ ఎస్ఐ ఎమ్మెల్యే కొడుకుకు కాన్వాయ్ తో వెళ్లి గ్రౌండ్ లో పోలీస్ యూనిఫాం మీద ఎవరైనా క్రికెట్ ఆడతారా రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి, కొండపర్తి సంజీవ్ లు ప్రశ్నించారు. ఈ సందర్భంగా శనివారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో

2లో

# ఆఫ్రికా పర్యటనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- రాష్ట్రపతితో వెళ్లనున్న డీకే అరుణ



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 8 : రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఆఫ్రికాలో జరిపే అధికారిక పర్యటనలో మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ పాల్గొననున్నారు. భారత ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా ఆమె ఈ పర్యటనకు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించే ఈ కీలక పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా వాణిజ్యం, వ్యవసాయం, సాంకేతికత, సాంస్కృతిక మార్పిడి వంటి కీలక రంగాల్లో భారత్, ఆఫ్రికా దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడంపై ప్రధానంగా చర్చలు జరపనున్నారు. తెలంగాణ మహిళా నాయకత్వాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టేందుకు ఇదొక గొప్ప అవకాశంగా డీకే అరుణ భావిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళల పురోగతి, రైతుల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ

2లో

# ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది

- బీజేపీ కుట్రలు మేం బయటపెట్టాం
- అయితే చర్యలు ఈసీ తీసుకోవట్లేదు
- బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది
- ఓట్ చోరీపై రాహుల్ ఎనలేని పోరాటం
- 5 కోట్ల మందికిపైగా మద్దతు ఇచ్చారు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 8 : దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ

2లో

# బీహార్‌లో ఎన్నికల ఫలితాల తర్వాతే నిర్ణయం



- హంగ్ అసెంబ్లీ ఏర్పడితేనే పొత్తుపై ఆలోచిస్తా
- ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 8 : బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత,ఒకవేళ హంగ్ అసెంబ్లీ ఏర్పడితేనే మహాకూటమితో కలిసే విషయంపై నిర్ణయం తీసుకుంటామని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ పూర్తి దృష్టి తమ అభ్యర్థులను గరిష్ఠ సంఖ్యలో గెలిపించడంపైనే ఉందని ఆయన తెలిపారు. ఎన్డీటీవీకి ఇచ్చిన 'వాక్ ది టాక్' ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "నవంబర్ 14న ఏం జరుగుతుందో నాకు తెలియదు. ఒకవేళ హంగ్ ఏర్పడితే, అప్పుడు కచ్చితంగా స్పందిస్తాం. మా కూటమి అభ్యర్థులు వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో గెలిచేలా చూడటమే మా ప్రయత్నం. ఫలితాలు వచ్చినప్పుడు బీహార్ ప్రజల తీర్పు ఎలా ఉందో చూస్తాం" అని ఒవైసీ వివరించారు. బీహార్‌లోని ప్రతిపక్ష కూటమిలో ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు ప్రధాన భాగస్వాములుగా

2లో

# రేవంత్ రెడ్డికి జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 8 : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆ దేవుడు మీకు ఆయురారోగ్యాలు, సంతోషం ఇవ్వాలని కోరుకుంటున్నాను" అని సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్

2లో

# విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు

## - పూర్తిగా గతితప్పిన ఆటోమేటిక్ వ్యవస్థలు
## - విమానాల రద్దు.. ప్రయాణికుల ఆందోళన

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 8 : రెండు రోజుల నుంచి భారత్‌లోని పలు విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి ఢిల్లీలోని ఏటీసీ ఆటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. దీంతో వందల విమానాలు రద్దు చేయాల్సి వచ్చింది. మధ్యాహ్నానికి ముంబైలో అదే పరిస్థితి ఏర్పడింది. ఇంకా అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే కొలిక్కి వస్తున్నాయి. ఇప్పుడు తాజాగా హైదరాబాద్‌లో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఇలా వరుసగా విమానాశ్రాయాల్లో జరుగుతున్న పరిణామాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టింది. దేశంలోని వివిధ విమానాశ్రయాల్లోని ఏటీసీ అటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. 36 గంటలు దాటిన తర్వాత ఢిల్లీ, ముంబై, శివమొగ్గ ఎయిర్‌పోర్టుల్లో పరిస్థితులు కంట్రోల్‌లోకి వస్తున్నాయి. అందుకే శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రాంతాలకు వెళ్లే విమానాలను రద్దు చేశారు. ఈ విషయాన్ని ప్రయాణికులకు చెప్పకుండా రద్దు చేయడం గందరగోళానికి కారణమైంది. తమకు ముందస్తు సమాచారం లేకుండా ఇలా చేయడం ఏంటని ప్రయాణికులు ఆందోళనబాట పట్టారు. దీంతో ఎయిర్‌పోర్ట్‌లో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కౌలాలంపూర్, వియత్నాం, గోవా వెళ్లే విమానాలను అర్థాంతరంగా రద్దు చేశారు. సాంకేతిక కారణాలతో ఈ చర్యలు తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఢిల్లీ, ముంబై, శివమొగ్గ వెళ్లే విమానాలను కూడా రద్దు చేశారు. దీనికి మాత్రం అక్కడ ఏటీసీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. అర్థరాత్రి వేళలో ఇలా నిర్ణయం తీసుకోవడంతో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఎందుకు ఇలాంటి పని చేశారని సిబ్బందిని ప్రశ్నిస్తే రూడ్‌గా సమాధానం చెప్పారని మండిపడ్డారు. గంటల తరబడి ఎదురు చూస్తున్నా వారి నుంచి సరైన స్పందన రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్సాంకేతిక సమస్య పరిష్కారమైందనివిమాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని ఢిల్లీ విమానాశ్రయ అథారిటీ ప్రకటించింది. పరిస్థితి ఇప్పుడు సాధారణ స్థితికి చేరుకుంటుందని అందులో పేర్కొంది. ఢిల్లీ విమానాశ్రయ అథారిటీ ఇచ్చిన ప్రకటనలో ఇలా ఉంది , "ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విమాన ప్రణాళిక ప్రక్రియకు సహాయపడే ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్‌ను ప్రభావితం చేసే సాంకేతిక సమస్య క్రమంగా మెరుగుపడుతోంది. ఢిల్లీ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలుసాధారణస్థితికి చేరుకుంటున్నాయి.సంబంధిత అధికారులందరూ అసౌకర్యాన్ని తగ్గించడానికి పనిచేస్తున్నారు. తాజా విమాన సంబంధిత సమాచారం కోసం ప్రయాణీకులు తమ విమానయాన సంస్థతో సన్నిహితంగా ఉండాలని సూచించారు." గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు ఢిల్లీ విమానాశ్రయంలో 800 కంటే ఎక్కువ విమానాలు ప్రభావితమయ్యాయి. సాంకేతిక సమస్య కారణంగా మూసివేశారు.

# ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది

మొదటిపేజీ తరువాయి

చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఇప్పటివరకు 5 కోట్ల మందికిపైగా ప్రజలు మద్దతు తెలిపారని వెల్లడించారు. లోక్‌సభతో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేసిన అవకతవకలను కాంగ్రెస్ పార్టీ ఆధారాలతో సహా నిరూపిస్తోందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కర్ణాటకలోని మహదేవ్‌పుర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన భారీ తప్పిదాలు, బీజేపీ చేసిన మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ చేసిన కుట్రలను రాహుల్ గాంధీ స్పష్టమైన రుజువులతో నిరూపించారని ప్రస్తావించారు.

హర్యానాలో 25 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు, 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు, వందలాది తప్పుడు చిరునామాలు, వేలాది తప్పు ఫోటో వివరాలు ఉన్నాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఒకే మహిళ ఫోటోతో 22 ఎంట్రీలు, 100 ఓటరు కార్డులు ఉన్నట్టుగా రాహుల్ గాంధీ నిర్ధారించారని ఆయన వివరించారు. ఇదే తరహాలో బీహార్‌లో కూడా బీజేపీ సహకారంతో "సర్" పేరుతో సంబంధం లేని ఓట్లను తొలగించిందని ఆయన విమర్శించారు. ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత ఎన్నికల సంఘం బీజేపీ చెప్పుచేతుల్లో ఉందని, ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు.ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ బిహార్‌లో ప్రారంభించిన 'ఓటు అధికార్ ర్యాలీ' బీజేపీలో వణుకు పుట్టించిందని మహేష్ గౌడ్ అన్నారు. హర్యానాలో అనుసరించిన ఫార్ములాను ఉపయోగించి బీజేపీ ఇప్పుడు బీహార్‌లో గెలవాలని ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో పక్క జిల్లాల ఓటర్లను నమోదు చేసి, బీజేపీ సహకారంతో బీఆర్ఎస్ గెలిచిన ఉదాహరణను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఓటు చోరీలను ప్రజలు అర్థం చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. "ఇందిరా గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు. ఓటు హక్కును కాలరాసే హక్కు ఎవరికీ లేదు" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, అల్లం భాస్కర్, హనుమంతు రావు, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మీ ప్రార్థనా మందిరాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని, ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉ ఒంటుందన్నారు. మొత్తం సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అరచేతుల్లో పెట్టి రక్షించుకోవాల్సిన కర్తవ్యం ప్రజలపై ఉందన్నారు. నవీన్ యాదవును గెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించి ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఓటర్లపైనే ఉందన్నారు.

# బీహార్‌లో ఎన్నికల ఫలితాల తర్వాతే నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

ఉండగా, ఎన్డీఏలో బీజేపీ, జేడీయూ, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు ఉన్నాయి. 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం 19 స్థానాల్లో పోటీ చేసి, ముస్లిం జనాభా అధికంగా ఉండే సీమాంచల్ ప్రాంతంలో ఐదు స్థానాలు గెలుచుకుంది. అయితే, ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు ఆర్జేడీలో చేరిపోయారు. ఈసారి ఎంఐఎం 25 మంది అభ్యర్థులను బరిలోకి దించింది. తమ పార్టీ బీజేపీకి 'బీ-టీమ్' అని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఆ పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. "వారు నన్ను ఓట్లు చీల్చేవాడినని, బీ-టీమ్ అని అనడంలో అలసిపోరు. కానీ నరేంద్ర మోదీ మూడుసార్లు ప్రధాని అయ్యారనే విషయాన్ని ఎవరూ మాట్లాడరు. దానికి బాధ్యులెవరు? 450-500 స్థానాల్లో పోటీ చేసి మూడుసార్లు ఓడిపోయినప్పుడు ఇతరులను నిందించడం ఎందుకు? వారు ఆత్మవిమర్శ చేసుకోవాలి" అని ఒవైసీ ఘాటుగా స్పందించారు. బీహార్‌లో తొలి దశ పోలింగ్ రికార్డు స్థాయిలో 64.66 శాతంగా నమోదైంది. రెండో దశ పోలింగ్ నవంబర్ 11న జరగనుండగా, ఓట్ల లెక్కింపు నవంబర్ 14న చేపడతారు.

# ఆఫ్రికా పర్యటనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మొదటిపేజీ తరువాయి

సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ, "ప్రపంచ ప్రగతిలో తెలంగాణ పాత్రను మరింత బలంగా నిలబెట్టడమే నా లక్ష్యం. ఈ పర్యటన ద్వారా మహిళలు, రైతులు, యువతకు ఉపయోగపడే అవకాశాలను మన రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తాను" అని తెలిపారు. ఈపర్యటనతో భారత్-ఆఫ్రికా సంబంధాలుకొత్త దిశగా పయనిస్తాయని, అదే సమయంలో తెలంగాణ ప్రతిష్ఠ అంతర్జాతీయంగా ఇనుమడిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# రియాజ్ ఎన్‌కౌంటర్ ఫేక్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 8 : తెలంగాణలో సంచలనం సృష్టించిన రియాజ్ ఎన్‌కౌంటర్ కేసు మరో మలుపు తిరిగింది. ఇది కచ్చితంగా ఫేక్ ఎన్‌కౌంటర్ అని రియాజ్ ఫ్యామిలీ ఆరోపిస్తోంది. ఆయన్ని కాల్చేసి తర్వాత ఎన్‌కౌంటర్‌గా కట్టుకథలు అల్లుతున్నారని విమర్శిస్తున్నారు. ప్రమోద్‌ను కూడా హత్య చేసింది రియాజ్ కాదని అనుమానం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ ప్రమోద్ హత్యపై లోతుగా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కానిస్టేబుల్ ప్రమోద్‌ను నిజంగా హత్య చేసిన వాడిని అరెస్ట్ చేసి.. ప్రమోద్ కుటుంబానికి న్యాయం చేయాలని అంటున్నారు. రియాజ్ కుటుంబంపై ఇప్పటికి వేధింపులు జరుగుతున్నాయని... ఆ కుటుంబంలోని చిన్న పిల్లలను రోడ్ల మీద వేధిస్తున్నారని... దీనిపై వాళ్ళకు న్యాయం జరగాలి అభ్యర్థిస్తున్నారు. మొత్తం కేసులో ఆసిఫ్ పాత్ర ఉందని రియాజ్ కుటుంబ సభ్యులు అనుమాన పడుతున్నారు. అతనిపై లోతుగా విచారణ చేయాలన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌లో భాగమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులకు తాము వ్యతిరేకం కాదని ఈ ఎన్‌కౌంటర్‌ను కొందరు పోలీసులు కుట్రపూరితంగా చేశారని మండిపడుతున్నారు. సీబీఐతో విచారణ జరిపించాలని తెలంగాణ ప్రభుత్వానికి అభ్యర్థించామని వారు వినకపోయే సరికి జాతీయ స్థాయిలో పోరాడుతున్నామని అన్నారు. మీడియాతో మాట్లాడిన సందర్భంగా రియాజ్ తల్లి భావోద్వేగానికి గురయ్యారు. "నా కొడుకు మెడ విరిచేశారు. పొట్టలో నుంచి పేగులు బయటకు వచ్చాయి. దారుణంగా చంపేశారు. నా కొడుకు నిజంగా హంతకుడు అయితే ఆ ఆధారాలు చూపించండి. నాకు మనశ్శాంతిగా ఉంటుంది. ఏ తల్లికైన కొడుకు కొడుకేగా.. నా కొడుకుకు జరిగినట్లు ఎవరికి జరగకూడదు. నా కొడుకు చనిపోయినప్పుడు, అంతిమ యాత్రలో తీసుకెళ్తుంటే పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. నా కొడుకు అంతిమ యాత్రలో పోలీసులు వచ్చి ఎక్కడా ఆగనివ్వకుండా పంపించేశారు. శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేస్తుంటే, ఇక్కడ చేయకూడదు అని వెళ్లగొట్టారు. ఎవరి కొడుకుకైనా ఇలాంటి పరిస్థితి రాకూడదు." అని కంటతడి పెట్టుకున్నారు. రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై సోషల్ యాక్టివిస్ట్ మాట్లాడుతూ... రియాజ్ ఒక పోలీస్ అధికారిని నిజంగా చంపితే అతను నిజామాబాద్‌లో ఉంటాడా.. వాళ్ళ ఫ్యామిలీని తీసుకొని పారిపోడా? పోలీసులు తన కుటుంబాన్ని హింసిస్తున్నారని రియాజ్ తానే స్వయంగా లొంగిపోయాడు.

# ఎమ్మెల్యే కొడుకుకు పోలీస్ కాన్వాయ్‌తో గ్రౌండ్ కి వెళ్లి ఎస్సై క్రికెట్ ఆడతారా

మొదటిపేజీ తరువాయి

వారు మాట్లాడుతూ... కొంతమంది పోలీసులు, ఇతర విభాగాలకు చెందిన అధికారులు ఎమ్మెల్యేకు తొత్తులుగా మారి పని చేస్తున్నారని ఆరోపించారు. ఇక కొంతమంది పోలీసులు అయితే యూనిఫాం లేని కార్యకర్తల వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు యూనిఫాంకు ఉన్న పరువు తీసే విధంగా ప్రవర్తిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. హిందూ దేవాలయాలను తమ పార్టీ ప్రయోజనాలకు వాడుకుంటూ గుడి నిర్మాణాలను ఏటీఎం కార్డుల మార్చుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికలకు పోటీ చేసిన ఎన్నికల అఫిడవిట్ లో 4 కోట్ల స్థిర ఆస్తులు, కోటి రూపాయలకు పైగా అప్పులు ఉన్నట్లు చూపించారని అలాంటప్పుడు 25 కోట్లతో గుడిని ఎలా నిర్మిస్తున్నారని, మరో 20 కోట్లతో బసంత్ నగర్ లో గుడిని నిర్మిస్తున్నామని చెప్పిన నాయకులు వారికీ ఇన్ని కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని వారు ప్రశ్నించారు. అలాగే గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో దారి మైసమ్మ గుడిలో కూల్చివేతలకు కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యేకు ఎటువంటి సంబంధం లేదని ఆయన బినామీలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. అధికారులు అత్యుత్సాహంతో ఎమ్మెల్యేకు సంబంధం లేకుండా తెలియకుండానే కూల్చివేతలకు పాల్పడ్డారనడం అసత్యమని అన్నారు.ఎమ్మెల్యే ఆలోచన ఆయన ఆజ్ఞతోనే అధికారులు కూల్చివేతలను అమలు చేశారని, కార్పొరేషన్ అధికారులు ఎమ్మెల్యే కనుసైగల్లోనే పనిచేస్తున్నారని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు.ఎమ్మెల్యేగా ఉన్న మీ మాట అధికారులు వినకపోతే దిగిపోండి... రాజీనామా చేయండి అని డిమాండ్ చేశారు. వెంటనే హిందువులకు రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే కూల్చి వేసామని చెప్పిన అడిషనల్ కలెక్టర్ పై ఎందుకు ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. దీనిని ఇంతటితో విడిచి పెట్టేది లేదని నియోజకవర్గ ప్రజల



సహకారంతో రానున్న రోజుల్లో కార్యాచరణ చేపట్టి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గుడిలో కూల్చివేతలపై ఎమ్మెల్యే ప్రమేయం లేకపోతే తడి బట్టలతో ఎమ్మెల్యే గుడికి రావాలని ప్రశ్నించారు. ఇదిలా ఉంటే ఎమ్మెల్యే సతీమణి అధికారులను బెదిరింపులకు గురి చేస్తూ పాలకుర్తి అంతర్గం మండలాలలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో ఎలా పాల్గొంటారు అని ప్రశ్నించారు. ఇది అధికార దుర్వినియోగానికి పాల్పడిన కాద అని అన్నారు. వెంటనే దీనిపై పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక టీం ను కేటాయించి పూర్తి విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని మీడియా సమావేశంలో వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెరుగు హనుమంత్ గౌడ్, కోమల మహేష్. గుండబోయిన భూమయ్య. అపర్ణ. సుభాష్. కోడూరి రమేష్. రాజయ్య. నరహరి. శ్యాంప్రసాద్. హరీష్. రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు

మొదటిపేజీ తరువాయి

బాబు, కొండా సురేఖ, మహమ్మద్ అజారుద్దీన్, బీజేపీ ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, డాక్టర్ లక్ష్మణ్, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, డీఎంకే నాయకురాలు కనిమొళి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిజెపికి ఎల్లవేళలా ప్రవాసుల ఆదరణ

మొదటిపేజీ తరువాయి

ఉందో తేటతెల్లం అవుతుందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు జూబ్లీహిల్స్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ఘనమైన బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దివాలా తీసిందన్నారు. కాంగ్రెస్ వచ్చాక పరిస్థితులు మరింత దిగజారాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ రానుందని, అందుకు జూబ్లీహిల్స్ గెలుపు నాంది కావాలని ఆకాంక్షించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ దేశం, సమాజం కోసం బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ పరిధిలో పోలీస్ ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి

నుంచి పోలింగ్ జరగనున్న 11వ తేదీ మంగళవాం సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లోకి వస్తాయి. అలాగే తిరిగి ఓట్ల లెక్కింపు జరిగే 14న ఉదయం 6 గంటల నుంచి 15 సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. నిర్దేశించిన సమయాల్లో మద్యం దుకాణాలన్నీ మూసి వేయాలని, హోటళ్లు, రెస్టారంట్‌లు, క్లబ్బులు మూసివేయాలని ఆదేశించారు. శాంతిభద్రతల నేపథ్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు, అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధమన్నారు. ఓట్ల లెక్కింపు రోజున రహదారులు, జనావాసాల్లో టపాసులు పేల్చడం నిషేధమని, ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.

# రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ

మొదటిపేజీ తరువాయి

రెడ్డికి బర్త్ డే విషెస్ తెలిపారు. అటు సినీ రంగం నుంచి గతంలో లాగా ఎవరు బర్త్ డే విషెస్ ఇప్పటి వరకు చెప్పలేదు. తర్వాత చెబుతారా అనేది చూడాలి. అటు రేవంత్ మంత్రివర్గ సహచరులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ .. రేవంత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతారా లేదా అనేది చూడాలి. రేవంత్ రెడ్డి 1969 నవంబర్ 8 ఉమ్మడి పాలమూరు జిల్లాలో జన్మించారు. మహబూబ్ నగర్ వంగూరు మండలం కొండారెడ్డిపల్లి రేవంత్ రెడ్డి స్వగ్రామం.ఎనుముల రేవంత్ రెడ్డి కుటుంబం చాలా పెద్దది. రేవంత్‌కు ఏడుగురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. రేవంత్ రెడ్డికి భార్య, కుమార్తె, అల్లుడు మనవడు రియాన్ష్ రెడ్డి ఉన్నారు. రేవంత్‌కు రాజకీయంగా, వ్యాపారపరంగా సోదరులు అండగా నిలుస్తుండడం విశేషం. తొలి దశలో రేవంత్ రెడ్డి పెయింటింగ్ పని చేశారని అక్కడి గ్రామస్తులు, అతడి సన్నిహితులు చెబుతున్నారు. అనంతరం వ్యాపారం చేస్తూ రాజకీయాల్లోకి వచ్చి విజయవంతమయ్యారు. ఏబీవీపీ కార్యకర్తగా పనిచేసిన రేవంత్ రెడ్డి.. ఆర్ఎస్ఎస్‌కు చెందిన 'జాగృతి' అనే వార పత్రికలో పని చేశారు. ఆ క్రమంలో సంఘ్ పరివార్ తో రేవంత్‌కు మంచి అనుబంధం ఉంది. తదనంతరం అప్పటి టీఆర్ఎస్ పార్టీ (బీఆర్ఎస్)లో చేరి కార్యకర్తగా పని చేశారు. బీఆర్ఎస్ పార్టీలో రేవంత్ గులాబీ కార్యకర్తగా చురుగ్గా పాల్గొన్నారు. ఆ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రస్తుత మాజీమంత్రి హరీశ్ రావు వెంట రేవంత్ రెడ్డి తిరిగాడు. స్వతంత్ర అభ్యర్థిగా జెడ్పీటీసీగా పోటీచేసిన రేవంత్ రెడ్డి అప్పటి టీఆర్ఎస్ పార్టీ మద్దతుగా గెలిచారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరారు.తెలుగుదేశం పార్టీ నుంచి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఎమ్మెల్సీ ఓటు విషయంలో ఓటుకు నోటుకు పాల్పడుతూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ కేసులో అరెస్ట్ కావడం రేవంత్ జీవితాన్ని కీలక మలుపు తిప్పింది. ఇప్పటికీ ఈ కేసులో కోర్టులో పెండింగ్ లో ఉంది. అదృష్టం వెన్నంటి ఉండి చిన్న వయసులో పీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగారు. దీంతో ఆయన తెలంగాణ రెండో ముఖ్యమంత్రి అయ్యారు. రేవంత్ రెడ్డి దూకుడుగా వ్యవహరించడం.. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం.. దురుసు ప్రవర్తన, భాష అనేది రేవంత్ రెడ్డికి చెడ్డపేరు తీసుకొస్తున్నాయి.

# వేడెక్కుతున్న బీహార్ ఎన్నికల ప్రచారం

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ నుంచి చేపలను సేకరించేదని, కానీ మత్స్యశాఖకు సంబంధించి తాము తీసుకున్న చర్యల కారణంగా బిహార్ ఇప్పుడు చేపల పెంపకంలో స్వయం సమృద్ధిని సాధించిందని చెప్పారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాలకూ ఎగుమతి చేస్తోందని అన్నారు. ఇక్కడి చేపలను చూసేందుకు పెద్దపెద్ద వాళ్లు కూడా వస్తున్నారని, కొందరు చెరువుల్లో డైవింగ్ చేస్తుంటే, మరికొందరు బిహార్ ఎన్నికల్లో మునిగిపోయేందుకు ప్రాక్టీస్ చేస్తున్నారంటూ పరోక్షంగా రాహుల్‌పై సెటైర్ వేశారు. కొన్నిరోజుల క్రితం బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ చేపలు పట్టేందుకు వెళ్లారు. అప్పుడు ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, విపక్ష కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకుగానూ సాహ్నీ నీళ్లలోకి దిగి వలవేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ సైతం నీళ్లలో దూకారు. మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. ఈత కొట్టారు. ఆ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

# రేవంత్ భాష వీధి రౌడీలా ఉంది

మొదటిపేజీ తరువాయి

అలాంటప్పుడు వారి తాట, తోలు తీస్తామని అనడం ఎంతవరకు సమంజసం? తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిలబడిన వారిపై మీ వీరంగమా?" అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి, యాజమాన్యాలను బెదిరించే ధోరణి అవలంబిస్తోందని కవిత ఆరోపించారు. విద్యార్థుల కోసం పోరాడుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు తాము అండగా ఉంటామని, వారి తరఫున పోరాడతామని ఆమె భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలి కానీ, బెదిరింపులతో కాదని హితవు పలికారు.

# నిలిచిపోయిన వియత్నాం ఎయిర్‌లైన్స్ విమానం

మొదటిపేజీ తరువాయి

చెబుతున్నారని ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. మరోవైపు భారీ మరమ్మతుల కారణంగా ఈ విమాన సర్వీసును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు శనివారం ఉదయం 11 గంటలకు అధికారులు ప్రకటించారు. రీషెడ్యూల్ చేసిన విమానంలో ప్రయాణికులను పంపిస్తామని, అలా వెళ్లడానికి ఇష్టం లేని ప్రయాణికులకు పూర్తిస్థాయిలో టికెట్ డబ్బులు రీఫండ్ చేస్తామని హామీ ఇచ్చారు. కౌలాలంపూర్ వెళ్లాల్సిన విమానంలోనూ సాంకేతిక సమస్య ఏర్పడింది. దీంతో నిర్దేశిరచిన సమయం కంటే 6 గంటల ఆలస్యంగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరింది. ఢిల్లీలో తలెత్తిన ఏటీసీ సాంకేతిక సమస్య వల్ల ఢిల్లీ, ముంబయి, శివమొగ్గ విమానాలు రద్దయ్యాయి. గోవా వెళ్లాల్సిన విమానం ఆలస్యంగా బయలుదేరింది.

# బెంజ్ ఉన్నా గంజికే కనెక్ట్ అయ్యా

మొదటిపేజీ తరువాయి

పాల్గొన్న ఆయన తన మిత్రులతో సరదాగా మాట్లాడుతూ, దేశం, రాష్ట్రంలో ఇది పెద్ద సమస్యగా మారిందని ఆయన అన్నారు. గంజి తాగి బతికిన వాళ్లు బెంజ్‌లో తిరిగినప్పటికీ గతాన్ని మరిచిపోకూడదని ఆయన అన్నారు.

# పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామణారావుకు ఆకుల మహేందర్ జన్మదిన శుభాకాంక్షలు




ఓదెల.నవంబర్ 08 (ఆకాంక్ష) : పెద్దపల్లి శాసనసభ్యులు విజయరామణారావు జన్మదినం సందర్భంగా ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ స్వయంగా హైదరాబాద్ చేరుకొని ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల మహేందర్ మాట్లాడుతూ, విజయరామణారావు ప్రజాసేవలో ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని, తన నియోజకవర్గ అభివృద్ధి పట్ల నిరంతర కృషి చేస్తూ ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడని అభినందించారు. అలాగే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రచార కార్యక్రమంలో పాల్గొని, పార్టీ అభ్యర్థికి మద్దతు తెలుపుతూ పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరచడంలో ప్రతి నాయకుడు, కార్యకర్త తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

# శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణి



మంథని. నవంబర్ 08(ఆకాంక్ష) : మంథని పురపాలక సంఘం పరిధిలోని అంబేద్కర్ నగర్ కు చెందిన నిరుపేద వృద్ధురాలు ఆవునూరి గట్టమ్మకు శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణి చేశారు. తన కుమార్తె అమెరికాకు వెళ్ళే సందర్భంగా సహాయం చేయాలనే ఉద్దేశంతో ఒక నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులను అందించినట్లు ఇన్కమ్ టాక్స్ కన్సల్టెంట్ సిరిముళ్ల రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన రామ్మోహన్ కుటుంబానికి శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్దార్థి సతీష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ మెంబర్ కె సతీష్, వైస్ చైర్మన్ బి అశోక్, కోశాధికారి ఎం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# ఓదెల మండలంలో కస్తూర్బా పాఠశాల తనిఖీ

## - విద్యార్థినుల సంక్షేమంపై దృష్టి సారించిన ఎఎస్ఐ రత్నాకర్

ఓదెల.నవంబర్ 8(ఆకాంక్ష) : ఓదెల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం రోజు పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎఎస్ఐ రత్నాకర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థినులకు అందజేస్తున్న భోజన నాణ్యత, వసతి గృహాల పరిశుభ్రత, శౌచాలయాల పరిస్థితి, తాగునీటి సదుపాయాలు, భద్రతా వ్యవస్థలను ఆయన సమీక్షించారు. తనిఖీ సందర్భంగా విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులు సురక్షిత వాతావరణంలో సంతోషంగా చదువుకునేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి ఎఎస్ఐ రత్నాకర్ సూచించారు. విద్యార్థినుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించరాదని హెచ్చరించారు. పాఠశాలలో భోజన ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ఆహార పదార్థాల నాణ్యత పట్ల సిబ్బందికి సూచనలు ఇచ్చారు. వసతి గృహాలలో శుభ్రత కాపాడటంతో పాటు, రాత్రి భద్రతా ఏర్పాట్లను బలోపేతం చేయాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత పట్ల నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఎఎస్ఐ రత్నాకర్‌తో పాటు కానిస్టేబుల్స్ శంకర్, శివశంకర్, హరీష్ పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది ఎఎస్ఐ రత్నాకర్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

# మైసమ్మ ఆలయాల కూల్చివేత ఘటనపై నేను నిశ్శబ్దంగా ఉండను

## - భక్తుల నమ్మకాన్ని కాపాడటానికి అన్ని స్థాయిల్లో పోరాటం చేస్తాను

## - మైసమ్మ ఆలయాల కూల్చివేతపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆవేదన



గోదావరిఖని. నవంబర్ 08(ఆకాంక్ష) : గోదావరిఖనిలో భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా మైసమ్మ తల్లి ఆలయాలను మున్సిపల్ అధికారులు కూల్చి వేయడంపై పెదపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 48 మైసమ్మ ఆలయాలను ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేయడం భక్తుల విశ్వాసాన్ని అవమానపరచే చర్యగా ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనను ఆయన భక్తుల ఆధ్యాత్మిక భావజాలంపై దాడిగా పేర్కొంటూ ప్రజల సాంస్కృతిక విలువలను అవమాన పరచే విధంగా అధికారులు వ్యవహరించడం తీవ్రమైన తప్పు అని సాంప్రదాయంగా ప్రజలు పూజించే దేవాలయాలను నాశనం చేయడం చట్టపరంగా నైతికంగా సమర్థించదగినది కాదని గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా జిల్లా ఇంచార్జీ మంత్రి శ్రీధర్ బాబు తక్షణం స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలను గౌరవించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత. ఈ విషయంపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండవని ఆయన హెచ్చరించారు. మైసమ్మ ఆలయాల కూల్చివేతతో గోదావరిఖని ప్రజల్లో నెలకొన్న ఆవేదనను అర్థం చేసుకుని, బాధ్యులైన అధికారులపై తక్షణ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కోరారు. అలాగే గడ్డం వంశీకృష్ణ గోదావరిఖని ప్రజలకు భరోసా ఇస్తూ ఈ ఘటనపై నేను నిశ్శబ్దంగా ఉండను. భక్తుల నమ్మకాన్ని కాపాడటానికి అన్ని స్థాయిల్లో పోరాటం చేస్తానని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, హిందూ సంఘాలు ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేసిన ఈ వ్యాఖ్యలను స్వాగతిస్తూ, తమ ఆవేదనకు ఆయన అండగా నిలుస్తున్నారని అభినందించారు.

# రైల్వే ఫ్లైఓవర్ పనులు, సర్వీస్ రోడ్లు తక్షణమే పూర్తి చేయాలి

## - కూనారం రోడ్డులో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా...



పెద్దపల్లిటౌన్.నవంబర్ 08(ఆకాంక్ష) : పెద్దపల్లి పట్టణ పరిధిలోని కూనారం రోడ్డులో రైల్వే ఫ్లైఓవర్ పనులు నత్తనడకన సాగుతున్నాయని, వెంటనే పూర్తి చేయాలని బిజెపి నాయకులు గళమెత్తారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు, పెద్దపల్లి పట్టణ మరియు మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో ఈరోజు కూనారం రోడ్డులో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, పెద్దపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్, వరంగల్ వెళ్లే మార్గంలో రైల్వే లైన్ వద్ద నిర్మిస్తున్న రైల్వే ఫ్లైఓవర్ పనులు సంవత్సరాలుగా ఆగి పోయాయని, దాంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిది సంవత్సరాల క్రితం కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి మొదట రూ.70 కోట్లు, అనంతరం రూ.90 కోట్లు, చివరికి రూ.130 కోట్ల బడ్జెట్ కేటాయించినప్పటికీ, అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తి కాలేదని విమర్శించారు. ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా రైల్వే గేట్లు తరచుగా మూసివేయబడడం వలన, ఆసుపత్రుల ఎమర్జెన్సీ కేసులు సహా అనేకమంది ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆరోపించారు. ప్రజలు ప్రతిరోజూ రోడ్డు రద్దీ, దుమ్ము, గుంతలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైల్వే ఫ్లైఓవర్ పనులపై ఆసక్తి చూపడం లేదని, రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ సర్వీస్ రోడ్ల మరమ్మతులను నిర్లక్ష్యం చేస్తోందని, వెంటనే ప్రభుత్వం స్పందించి ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయాలని, సర్వీస్ రోడ్ల మరమ్మతులు తక్షణమే చేపట్టాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బిజెపి సీనియర్ నాయకులు శిలారపు పర్వతాలు, తంగేడా రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు చిలివేరి సంపత్, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, వొళ్లె తిరుపతి, రాజాం మహంత కృష్ణ, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఆడెపు రమేష్, శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుడ్ల సతీష్, బోలవేన సురేందర్, దాసరి కృష్ణ, ఉపాధ్యక్షులు శివయ్య గౌడ్, సబ్బు మల్లయ్య, కార్యదర్శులు పోగుల రాజు, మహేష్, కోశాధికారి గాదసి సతీష్, ముంజ రాజేంద్రప్రసాద్, కందుల సదయ్య, వీరేష్ గౌడ్, శ్రీనివాస్ పడాల, బర్రె సదానందం, బండ శ్రీనివాస్, మధుకరణ్ అంజి, మహేష్, వెంకటేష్, హరీష్, రవి, ఉదయ్, చంటి మహేష్, రాజేందర్, సురేష్, సంతోష్ పాల్గొన్నారు.

# కొండాపూర్ గ్రామంలో పెద్దమ్మ ఆలయంలో దొంగతనం

కొండాపూర్, నవంబర్ 08 (ఆకాంక్ష): కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి దొంగతనం జరిగిన ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గ్రామ చరిత్రలో ఇదే తొలిసారి జరిగిన ఆలయ దొంగతనంగా గ్రామస్థులు చెబుతున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం గుర్తు తెలియని దుండగులు రాత్రి వేళ ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారి విగ్రహానికి అలంకరించిన విలువైన బంగారు ఆభరణాలను ఎత్తుకుపోయారు. దొంగలు ప్రధానంగా అమ్మవారి విగ్రహంపై ఉన్న పుస్తెలు, ముక్కు పోగు, మట్టెలు వంటి బంగారు నగలపై దృష్టి సారించి వాటిని అపహరించారు. ఈ ఘటన తెలిసిన వెంటనే గ్రామంలో ఆందోళన చెలరేగింది. వెంటనే ముదిరాజ్ సంఘం సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని ఆలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం వారు కోనరావుపేట పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీంతో కలిసి దర్యాప్తు చేపట్టారు. ఆలయ పరిసరాల్లోని సీసీ కెమెరా ఫుటేజ్ పరిశీలించేందుకు చర్యలు ప్రారంభించారు. ఈ ఘటనపై ముదిరాజ్ సంఘ సభ్యులు అధికారులను సంప్రదించి, త్వరితగతిన నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే కేసు నమోదు చేసిన అనంతరం కూడా దర్యాప్తు పురోగతిపై ఎటువంటి వివరాలు బయటకు రాకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో ఇంతకు ముందు ఎప్పుడూ ఇలాంటి సంఘటన జరగలేదని, దొంగలు ఆలయాన్ని లక్ష్యంగా చేసుకోవడం దారుణమని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. భక్తులు, గ్రామ పెద్దలు ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, అమ్మవారి ఆభరణాలను తిరిగి పొందే వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని నిర్ణయించారు. పోలీసులు దొంగతనం కేసును ప్రాధాన్యంగా తీసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం. గ్రామంలోని భక్తులు, ఆలయ వర్గాలు నిందితులు త్వరగా పట్టుబడి అమ్మవారి ఆభరణాలు తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నారు.



# ఆలయాల కూల్చివేతపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఘాటు హెచ్చరిక

## అధికారులపై తీవ్రమైన ఆగ్రహం, 48 గంటల గడువు...

గోదావరిఖనిటౌన్. నవంబర్ 08(ఆకాంక్ష) : గోదావరిఖని పరిధిలో రోడ్డు విస్తరణ పేరుతో నిర్వహించిన కార్యాచరణలో జరిగిన 46 దారి మైసమ్మ ఆలయాలను రాత్రిలతో కూల్చివేయడంపై కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలపై కలిగిన ప్రభావంపై ఆయన సూటిగా ప్రశ్నించారు. రోడ్డు విస్తరణ కారణంగా అడ్డంగా ఉన్నాయని చెప్పి ఆలయాలను కూల్చామని అధికారులు చెప్పుతున్నారని ఆయన గుర్తుచేశారు. అదే రోడ్డుకు అడ్డుగా ఉన్న మసీదులను ఎందుకు కూల్చలేదంటూ ఆయన ప్రశ్నించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీతో ఫోన్‌లో మాట్లాడారు. సంబంధిత విషయాలను స్పష్టతగా ఇవ్వాలని హిందువులంటే అంత చులకనా? అంటూ ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 48 గంటల వ్యవధిలో తగిన చర్యలు తీసుకోకపోతే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని స్పష్టంగా సూచించారు. ఆలయాలను కట్టించక పోతే రోడ్డుకు అడ్డంగా ఉన్న మసీదులను కూడా కూల్చి వేయాలన్నారు. లేదంటే ప్రచారం తర్వాత నేనే గోదావరిఖని వస్తానని తేల్చుకునే సమయం వచ్చిందని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ మాటలు స్థానిక రాజకీయ వాతావరణాన్ని మరింత ఉద్రిక్తం చేశాయి. ఈ ప్రకటన వల్ల సామాజిక సమ్మేళనంలోని సంక్షోభ రేఖలు మరింత లోతవుతాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కరాటే కోచ్, స్టూడెంట్ కు ఘన సన్మానం



శ్రీరాంపూర్,నవంబర్ 8,(ఆకాంక్ష) : రామకృష్ణాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న గూడెపు దీక్షిత,ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో ఎస్జిఎస్ కరాటే మండల్,జోనల్ స్థాయి పోటీలలో గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనందుకు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు,జిల్లా ఉపాధ్యక్షులు ముస్కే చందర్,రామకృష్ణాపూర్ టౌన్ ప్రెసిడెంట్ నడిగోట తిరుపతి,మందమర్రి మండల అధ్యక్షులు పైతర ఓదెలు,కరాటే కిడ్ దీక్షితను, కోచ్ జూల శ్రీనివాస్ ను శనివారం రజక వృత్తిదారుల సంఘం ఘనంగా సన్మానించడం జరిగింది. వారు మాట్లాడుతూ...కరాటే లో రాణిస్తున్న దీక్షిత కు మేము ఎల్లప్పుడూ తోడుంటామని ఆర్థికంగా కూడా మేము కరాటే కు సంబంధించిన సహాయం చేస్తామని తెలిపారు. రజకుల పిల్లలను తీర్చిదిద్దాలని ప్రభుత్వ టీచర్లకు అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈరోజు గురువుల ఉత్సాహం వల్లనే సబ్బండ వర్ణాల పిల్లలు కూడా కరాటే సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవాలి. చదువుతో పాటు ఇలాంటి క్రీడల్లో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఇలాంటి క్రీడల వలన ఆరోగ్యంగా ఉంటారని, సెల్ఫ్ డిఫెన్స్ వలన కాన్ఫిడెన్ట్ లెవెల్స్ పెరుగుతాయి మనో ధైర్యంగా ఉంటారు. అన్ని ప్రభుత్వ స్కూళ్లలో, బీసీ రెసిడెన్స్ హాస్టల్లో సాంఘిక సంక్షేమ హాస్టల్లో, కస్తూర్బా హాస్టల్లో వారందరికీ ఇలాంటి శిక్షణ ఏర్పాటు చేసి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు.

# లోక్ అదాలత్ కేసులు పరిష్కరించుకోవాలి : ఎస్సై వంశీకృష్ణ

సంగెం, నవంబర్ 08,(ఆకాంక్ష న్యూస్): ఈనెల 15న లోక్ అదాలత్ లో జరగనున్న నేపథ్యంలో సంగెం మండల ప్రజలు తమ భూ వివాదాలు,చీటింగ్,చిన్నపాటి యాక్సిడెంట్ కేసులు వంటి క్రిమినల్ కేసులను సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలని ఎస్సై వంశీకృష్ణ విజ్ఞప్తి చేశారు. రాజీ కుదిరిన కేసులను కోర్టు ద్వారా తొలగించే అవకాశం ఉంటుందని తెలిపారు.

# ఎన్టీపీసీ టెండర్ వివాదం...

## - ఎమ్మెల్యే ప్రోత్సాహంతో పనులను అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకులు
## - కాంగ్రెస్ నాయకులపై కుందనపల్లి గ్రామస్థుల ఆరోపణలు
## - రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎదుట ధర్నా



రామగుండం.నవంబర్ 08(ఆకాంక్ష) : రామగుండం ఎన్టీపీసీ పరిధిలోని బూడిద చెరువు టెండర్ విషయంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తమపై అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తూ, కుందనపల్లి గ్రామస్థులు శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఆన్‌లైన్ టెండర్ తమకు లభించినప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు తమ పనులను అడ్డుకుంటున్నారని, దీని వెనుక స్థానిక ఎమ్మెల్యే ప్రోత్సాహం ఉందని వారు ఆరోపించారు.కుందనపల్లి గ్రామానికి చెందిన ఆల్లెటి గణేష్ మాట్లాడుతూ...తాను చిలక ప్రసాద్, దువ్వాసి పరమేశ్‌లతో కలిసి దేశ వ్యాప్తంగా ఆన్‌లైన్ టెండర్ వేసి, ఎన్టీపీసీ సంస్థ నుండి బూడిద చెరువు పనుల కోసం చట్టబద్ధమైన అనుమతి పొందామని తెలిపారు. తమకు ఎంసి కన్స్ట్రక్షన్ ఇంజనీరింగ్ సంస్థ ద్వారా మిషన్ పర్మిషన్ కూడా లభించిందని, అన్ని చట్టపరమైన ప్రక్రియలు పూర్తి చేశామని గణేష్ వివరించారు.అయితే, తాము మిషన్‌ను పనిస్థలానికి తీసుకెళుతుండగా కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుపడ్డారని,ఈ పనికి కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రోత్సాహం ఉందనే అనుమానం ఉందని గ్రామస్థులు పేర్కొన్నారు. నాలుగైదుగురు కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి తమను అడ్డుకున్నారని ఎల్కపల్లి, గోదావరిఖని ప్రాంతం నుండి కూడా కార్యకర్తలను పిలిపించి తమపై దాడి చేయడానికి ప్రయత్నించారని వారు తెలిపారు. ఈ వివాదం కారణంగా తాము ప్రారంభించిన పనులు నిలిచిపోయాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తాము పోలీసులకు ఫిర్యాదు చేయగా, మొదట ఎస్ఐ సీఐ వద్దకు వెళ్లి మాట్లాడాలని సూచించారని గణేష్ తెలిపారు.సీఐ వద్దకు వెళ్లినప్పుడు కూడా ఎమ్మెల్యేతో మాట్లాడి ఆయన సూచనల ప్రకారం పని చేయాలని చెప్పారు.మేము చట్టబద్ధంగా టెండర్ గెలుచుకున్నా, ఎమ్మెల్యే ఆదేశం లేకుండా పని చేయలేమా? అని గణేష్ ప్రశ్నించారు.మాకు ప్రభుత్వంగా ఇచ్చిన ఆన్‌లైన్ టెండర్ ఉంది. అయితే, ఎటువంటి టెండర్ లేని మరికొందరు కాంగ్రెస్ కార్యకర్తలు మిషన్ నడుపుతున్నారు. దాన్ని ఊరి టెండర్ అంటూ మాపై ఒత్తిడి చేస్తున్నారు. నిజంగా అది ఊరి టెండర్ అయితే, మా టెండర్‌ను కూడా రద్దు చేసి, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికి ఓటు వేసి ప్రజలతోనే ఎవరికి ఇవ్వాలో నిర్ణయించాలని డిమాండ్ చేశారు.తమ సమస్యపై తక్షణమే న్యాయం జరగకపోతే, డీఎస్పీ వరకు ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే జూబ్లీహిల్స్‌లో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే చేస్తున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని హెచ్చరించారు. కుందనపల్లి గ్రామస్థులు తమ న్యాయమైన హక్కుల కోసం రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎదుట నిరసనను కొనసాగించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ఎమ్మెల్యే, కేవలం పార్టీ కార్యకర్తలకే మద్దతు ఇస్తున్నారా? అని ఆందోళనకారులు ప్రశ్నించారు. ఈ నిరసన కార్యక్రమంలో కుందనపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు, యువకులు పాల్గొన్నారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో జరుగుతున్న ఈ టెండర్ వివాదం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారగా పోలీసు అధికారులు, స్థానిక నాయకుల స్పందనపై అందరి దృష్టి నెలకొంది.

# ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే విజయరమణారావు జన్మదిన వేడుకలు



పెద్దపల్లిటౌన్.నవంబర్ 8(ఆకాంక్ష) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలతో వేడుకలు నిర్వహించారు. అలాగే పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల ఆశాజ్యోతి గా పేరుగాంచిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు జన్మదినాన్ని పురస్కరించుకొని జెండా చౌరస్తాలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు సయ్యద్ మసరత్, భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అల్పాహారం, టిఫిన్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా దాదాపు 300 మందికి పైగా ప్రజలు పాల్గొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ...పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు అభివృద్ధి దిశగా అహర్నిశలు కృషి చేస్తున్నారని రాబోయే రోజుల్లో ఆయన తప్పకుండా మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి ప్రజల సేవకు మరింత అవకాశం పొందాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ యాదవ్, భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, తూముల సుభాష్, ఎండి మక్సూత్, సయ్యద్ అబ్బు, సాజీద్, ఎండి రియాజ్, మొహమ్మద్ ముస్తాక్, చందపల్లి మాజీ ఎంపిటిసి వెంకటేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకే గదులు అద్దెకు ఇవ్వాలని విజ్ఞప్తి



పెద్దపల్లి.నవంబర్08(ఆకాంక్ష) : పెద్దపల్లి పట్టణంలో వ్యాపార సముదాయాలు, వ్యక్తిగత గదులను స్థానికులకే అద్దెకు ఇవ్వాలని భవన ఓనర్లను మార్వాడీ గో బ్యాక్ జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ, జిల్లా కన్వీనర్ పోలం సతీష్ యాదవ్, కో కన్వీనర్ కళ్ళేపల్లి రవి కోరారు. ఈ మేరకు పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు మాదూరి వినోద్ కు శనివారం విజ్ఞాపన పత్రం అందజేశారు. పెద్దపల్లిలో మార్వాడీలకు ఇచ్చిన గదులను వాపస్ తీసుకుని స్థానికులకు ఇవ్వాలని కోరారు. తమ పోరాటానికి మద్దతు ఇచ్చి సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదావరి మహా హారతి కార్యక్రమం

## కార్యక్రమంలో పాల్గొన్న ఉత్సవ కమిటీ సభ్యులు...





ధర్మపురి, నవంబర్ 08, (ఆకాంక్ష) :జగిత్యాల జిల్లాలోని ధర్మపురి మండలం లోని జైన గ్రామంలో గల స్థానిక గోదావరి నది తీరం యందు శనివారం రోజు సాయంత్రం వేళలో హనుమాన్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేద పండితుల ద్యావల్ల ప్రసన్న కుమార్ శర్మ వారి ఆధ్వర్యంలో.. గోదావరి నదికి ప్రత్యేక పూజ కార్యక్రమం లను ఎంతో ఘనంగా నిర్వహించి గోదావరి మహా హారతి కార్యక్రమం లను ఎంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ తధానంతరం కార్యక్రమ నిర్వహణ శుభ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వహకులు తమ అమూల్యమైన సందేశాన్ని ఇట్టి కార్యక్రమంలో సమితి సభ్యులు, మహిళలు, ముఖ్య అతిథులు బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదావరి మహా హారతి ఉత్సవ సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామెర రామ్ సుధాకర్ లతో పాటు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల రక్షణలో గుర్తింపు సంఘం విఫలం

## సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి తీవ్ర విమర్శలు

గోదావరిఖని.నవంబర్ 08(ఆకాంక్ష) : సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి తీవ్రంగా విమర్శించారు. గోదావరిఖని జీడీకే-2 ఇంక్లైన్‌లో పిట్ కమిటీ ఆధ్వర్యంలో అనబోయిన శంకరన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణి యాజమాన్యం తీసుకువచ్చిన కార్మికుల తొలగింపు సర్క్యులర్పై స్పందిస్తూ తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ... గుర్తింపు సంఘం యాజమాన్యంతో ఏ చర్చలు జరపకుండా కార్మికులపై ఒత్తిడి తీసుకువచ్చే విధానాలను అడ్డుకునే ప్రయత్నం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయగానే "మేము గెలిచిన సంఘం" అని గొప్పలు చెప్పుకునే నాయకులు, ఈ తొలగింపు విధానంపై మాకు తెలియదు అంటూ తప్పించుకోవడం చాలా దౌర్భాగ్యకరమని అన్నారు.అలాగే, అనారోగ్య కారణాలతో డ్యూటీలకు హాజరు కాలేని కార్మికులను కౌన్సిలింగ్ పేరిట కుటుంబ సభ్యులతో రావాలని ఆదేశించడం అన్యాయమని వ్యాఖ్యానించారు. ప్రతి నెలా విధుల్లో పాల్గొంటున్న వారినే తప్పనిసరి కౌన్సిలింగ్" పేరుతో పిలవడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో యాజమాన్యం వెల్లడించాలన్నారు.సర్క్యులర్‌పై గుర్తింపు సంఘానికి సమాచారం లేకపోతే, వారు పత్రికల్లో దానిని స్వాగతిస్తూ ప్రకటనలు ఎలా ఇస్తున్నారో ప్రజలకు వివరణ ఇవ్వాలని తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. యాజమాన్యం, గుర్తింపు సంఘం కలిసి కార్మికుల హక్కులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.ఈ సమావేశంలో ఆర్జీ-1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, పిట్ కార్యదర్శి అనబోయిన శంకరన్న, సమ్మన్న, కుమార్, మధుబాబు, శ్రీనివాసరావు, జనార్ధన్ రెడ్డి, తాళ్ళ శ్రీనివాస్, మేదరి కుమార్, శ్రీను, వెంకన్న, సంపత్ తదితర 50 మంది పిట్ కమిటీ సభ్యులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# అధిక పరీక్ష రుసుములు వసూలు చేసిన ప్రైవేట్ పాఠశాలల అనుమతులు రద్దు చేయాలి

## - ఏ.ఐ.ఎస్.బి జిల్లా కార్యదర్శి ఈర్ల రాంచెందర్...



గోదావరిఖని.నవంబర్ 8(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం గోదావరిఖని పరిధిలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వం నిర్ణయించిన పదో తరగతి పరీక్ష రుసుము కన్నా అధికంగా వసూలు చేస్తున్నాయని ఏ.ఐ.ఎస్.బి జిల్లా కార్యదర్శి ఈర్ల రాంచెందర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల నుండి వేయి రూపాయల నుండి పదిహేను వందల రూపాయల వరకు అదనపు మొత్తాలు వసూలు చేస్తున్న ఘటనలను తక్షణమే విద్యాశాఖ అధికారులు విచారించాలని ఆయన డిమాండ్ చేశారు.రాంచెందర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే ఎక్కువగా వసూలు చేయడం విద్యార్థులపై అన్యాయం. ఇలాంటి పాఠశాలల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి. అధిక పరీక్ష రుసుము వసూలు చేసిన పాఠశాలల అనుమతులను రద్దు చేయాలి" అని అన్నారు.అలాగే, పరీక్ష రుసుముల పేరుతో విద్యార్థులు, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే మండల విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేయాలని సూచించారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేకుండా బోధనలు కొనసాగుతున్నాయనే విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.కనీస సౌకర్యాలు లేని పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నాయి. విద్యా ప్రమాణాలను నిలబెట్టడానికి విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకోవాలి. అంతేకాదు, తగిన అర్హతలేని వారితో బోధన చేయించడం చట్ట విరుద్ధం" అని రాంచెందర్ తెలిపారు.పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల ప్రయోజనాల కోసం ఏ.ఐ.ఎస్.బి పోరాటం కొనసాగిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# గుడివాడ రూరల్ లో బీహార్ యువకుడి అరెస్ట్

## - సహచరుడిపై కత్తితో దాడి చేసిన కేసు




గుడివాడ, (ఆకాంక్ష న్యూస్): గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడు పంచాయతీ పరిధిలో గణేష్ గ్రాండ్ అపార్ట్మెంట్ సమీపంలో బీహార్ రాష్ట్రానికి చెందిన చందన్ కుమార్ (19) వ్యక్తి ని వెంటాడి పట్టుకున్నారు. విచారణలో అతడు హిందీలో మాట్లాడుతుండటంతో హిందీ తెలిసిన కానిస్టేబుల్ సహాయంతో విచారించగా, అతని వాంగ్మూలంలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు తెలిపిన వివరాల ప్రకారం, తాను గడచిన రెండు సంవత్సరాలుగా విజయవాడ జక్కంపూడిలో డైరీ ఫారంలో పనిచేస్తున్నాడని, తనతో పాటు బీహార్‌కు చెందిన అన్న కుమార్ కూడా గుడివాడలో డైరీ ఫారంలో పనిచేస్తున్నాడని తెలిపాడు. నవంబర్ 5వ తేదీన గుడివాడకు వచ్చిన వారి ఇద్దరి మధ్య డబ్బుల విషయంలో వివాదం ఏర్పడి గొడవ జరిగి, ఆ సమయంలో కోపంతో అన్న కుమార్‌పై కత్తితో దాడి చేశాడు.

# ఆరోగ్యమే మహాభాగ్యం..!

## - అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ.శిరీష - విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన






గోదావరిఖని. నవంబర్ 08(ఆకాంక్ష) : గోదావరిఖని ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సీఎల్ లోని రెండు శ్రీ చైతన్య హై స్కూల్ బ్రాంచ్ ల్లో శనివారం "ఫిట్ ఇండియా – ఆరోగ్యకరమైన పిల్లలు, బలమైన దేశం" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిమ్స్ మెడికల్ కాలేజీ పీడియాట్రిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ. శిరీష తోపాటు గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని డాక్టర్ గోపికాంత్ కిడ్నీ, ఆంద్రాలజీ సెంటర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, యూరాలజిస్ట్ డాక్టర్ గోపీకాంత్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శారీరక, మానసిక ఆరోగ్యం ప్రతి ఒక్కరి జీవితానికి ఎంతో ముఖ్యమని తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం, యోగా చేయడం వంటి అలవాట్లు పాటిస్తే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని సూచించారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, మొబైల్ స్క్రీన్ టైమ్ తగ్గించాలని, పిల్లలలో ఒత్తిడిని తగ్గించే పద్ధతులపై తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, టీచింగ్, నాన్–టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంగెం మండలం లో చిరు వ్యాపారుల అభివృద్ధికి ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేయూత





సంగెం, నవంబర్ 08,(ఆకాంక్ష న్యూస్): సంగెం మండలంలోని సంగెం మరియు మొండ్రాయి గ్రామాల్లో ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారుల అభివృద్ధి కోసం టిఫిన్ సెంటర్లను ప్రారంభించడం జరిగింది. సంగెం గ్రామంలో శంకర్ టిఫిన్ సెంటర్ మరియు మొండ్రాయిలో ఎండి సైఫుద్దీన్ టిఫిన్ సెంటర్‌లను ముఖ్య అతిథి ఎర్రబెల్లి వినీత్ రావు ప్రారంభించారు. ప్రజా సేవ పట్ల తనకున్న నిబద్ధతను తెలియజేస్తూ, గ్రామీణ స్థాయిలో చిన్న వ్యాపారులు ఎదగడానికి అవకాశాలు కల్పించడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నస్థాయి వ్యాపారులను ప్రోత్సహించి,వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ట్రస్ట్ ప్రధాన లక్ష్యంగా పేర్కొంది.ఇటువంటి సేవా కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి దారితీస్తాయని పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు దామెరుప్పల చంద్రమౌళి అభిప్రాయపడ్డారు. " స్వయం ఉపాధి అంటే కేవలం ఉద్యోగం కాదు అది ఆత్మగౌర వానికి ప్రతీక.ప్రతి చిన్న వ్యాపారి మన గ్రామ ఆర్థిక వ్యవస్థకు బలం. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ అభివృద్ధికి దారి చూపిస్తాయి. పేదలకు అండగా ఉండి సహాయం చేస్తున్న ఎర్రబెల్లి వినీత్ రావు కి బిజెపి సంగెం మండలం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగెం మండల అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి , మాజీ ఎంపీపీ కందకట్ల నరహరి, మాజీ సర్పంచ్ అన్నమనేని సంతోష్ రావు మాజీ ఎంపీటీసీ యాదగిరిరావు, గీసుకొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్, సంగెం మాజీ సర్పంచ్ గుండేటి బాబు సంగెం మాజీ ఎంపీటీసీ వీరస్వామి పులి 15వ డివిజన్ అధ్యక్షులు లాదల ప్రభాకర్, మాజీ అధ్యక్షులు బిల్ల రమేష్, మాజీ ఎంపీటీసీ వీరస్వామి, మాజీ సర్పంచ్ గుండేటి బాబు, ప్రధాన కార్యదర్శి గుండేటి పవన్, నరేష్ శర్మ, మండల కార్యదర్శి గుగులోతు అనిల్, సాయి అవనిగంటి సతీష్, జక్క చేరాలు యాదవ్, రంగరాజ్, కృష్ణ, భూక్య వెంకన్న, భూక్య మల్లేష్, మండల రాజ వీరు, బెజ్జంకి రాజు, రెడ్డబోయిన సారమ్మ, బోనాల గోపాల్, సింగిరెడ్డి చంద్రశేఖర్, డి. వీరస్వామి, భానోత్ రాజు, మామిండ్ల సంపత్, భూతపూర్వ అధ్యక్షులు కాగితాల రమణ చారి, ఇమ్మడి బాబు, దాసరి నరేష్, భూక్య రాజు, భానోత్ రాజకుమార్, రమావత్ రమేష్, పెండ్లి రమేష్, భోగి సంపత్, లక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు


## - పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ మరియు పెన్నుల పంపిణీ
## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్
## - యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్





వరంగల్/పర్వతగిరి/నవంబర్ 08 (ఆకాంక్ష న్యూస్):పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కస్తూర్బా హాస్టల్ లోని టెన్త్ క్లాస్ విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జాటోత్ శ్రీనివాస్ నాయక్ మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రజాపాలనలో తనదైన శైలి ప్రదర్శిస్తూ పేద ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వ పాలనలో ఏనాడూ కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా ఫామ్ హౌస్ లకే పరిమితమైనటువంటి ముఖ్యమంత్రిని చూశాము. కానీ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పాలన పరిపాలిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంటెం సుధాకర్, సర్వర్, కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల ఉపాధ్యక్షులు మూడు దేవరాజ్, రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆబర్ల రవి, మహిళా నాయకురాలు సుల్తానా, కొమురయ్య, జంగ మల్లికార్జున్, బొట్ల కనకరాజు, జంగా సాంబయ్య, మనీ, కేజీవీబీ స్పెషల్ ఆఫీసర్ నర్జియ, ఎం ఆర్ సి బి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం ని మర్యాదపూర్వకంగా కలిసిన వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు

హైదరాబాద్/ చెంగిచెర్ల/ నవంబర్ 08(ఆకాంక్ష న్యూస్): రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంనీ తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 56 వ జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్న వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండలం మైనార్టీ అధ్యక్షులు ఎండి అక్బర్ ,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, కట్ర్యాల గ్రామ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్ గౌడ్ మండల మహిళా నాయకురాలు తీగల సునీత గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# 23న మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్

## -ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉచిత విద్య
## -మోషన్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్




వరంగల్/నవంబర్ 08 (ఆకాంక్ష న్యూస్):దేశం లోనేఅగ్రగామి విద్యాసంస్థ అయిన రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీలో ఈనెల 23న మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ ను నిర్వహిస్తున్నట్లు మోషన్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.టాలెంట్ టెస్ట్ కు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని, టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన 10మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ రాసే విద్యార్థులలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన 500 మంది విద్యార్థులకు ఉచిత విద్య, రూ.250 కోట్ల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. నీట్ వరంగల్ సెంటర్ నుంచి టాలెంట్ టెస్ట్ లో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులలో, మొదటి ర్యాంకు విద్యార్థికి ల్యాప్ టాప్, రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థికి ట్యాబ్ ఇవ్వనున్నట్లు ఈ అవకాశాన్ని ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న సీబీఎస్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టాలెంట్ టెస్ట్ రిజిస్ట్రేషన్ కోసం సెల్ నెంబర్ 9703000850 కు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోషన్ కళాశాల బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, ఏజీఎం శనిగరపు సుమన్, ఏవో తాళ్లపెల్లి రమేష్, పాక నాగరాజు, రచ్చ కుమార్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సురేందర్, తాళ్లపెల్లి వెంకట్, రావుల రవీందర్, ఓంటేరు మనోహర్, బోడ సంతోష్, జి అనిల్, రంజిత్, కాలేజీ సిబ్బంది లక్ష్మణ్, మౌనిక, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

## - మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ
## - వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య
## - పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్
## - మండల మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ



వరంగల్/వర్ధన్నపేట/ నవంబర్ 08 (ఆకాంక్ష న్యూస్): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అన్ని వర్గాలలో సమ న్యాయం కల్పిస్తున్న కులగనన ఎస్సీ వర్గీకరణ చేపట్టి చరిత్రలో నిలిచారని 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగతను రూపుమాపిన ఘనుడు రేవంత్ రెడ్డి అన్నారు గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయని కనివిని ఎరగని రీతిలో పేదల కోసం పరితపించి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు సన్న బియ్యం పథకాలు అమలు చేసిన మా పేదల పాలిట దేవుడని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోశాల వెంకన్న , సమ్మెట సుధీర్ ,మరుపట్ల సాయికుమార్ , చిటూరి రాజు, దిలీప్, మల్లెపాక సమ్మయ్య , కీమా,లింగం రజిత రెడ్డి ,దుబ్బ యాకయ్య ,కోనపురం బాబు, రవీందర్ రెడ్డి ,ఎర్ర శ్రీకాంత్, ప్రశాంత్ ,సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# మా కాలనీలో.. వైన్ షాపు వద్దు



హన్మకొండ/ అశోక్ కాలనీ, నవంబర్ 8 (ఆకాంక్ష న్యూస్): హన్మకొండ అశోక్ కాలనీ లో నూతనంగా ఏర్పడుతున్న వైన్ షాప్ అడ్డుకున్న స్థానికులు.... అశోక్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడుతున్న వైన్ షాప్ ను అశోక్ కలలో పెట్టకూడదని అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు .అశోక్ కాలనీ ప్రాంతంలో వైన్స్ నిర్వహించకూడదని స్థానికులు అభివృద్ధి కమిటీ అడ్డుకున్నారు.దేవాలయఅభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చి%శీ%త శ్రీనివాస్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మంద కృష్ణ రెడ్డి మాట్లాడుతూ అశోక కాలనీ ఆదర్శ కాలనీ అని మా కాలనీలో ఇలాంటి షాపులు ఉండకూడదని ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని .వైన్ షాప్ ఉండకూడదని కోరారు మెయిన్ రోడ్డు చాలా రద్దీ ప్రాంతమని ఇక్కడ ఇక్కడ వైన్ షాప్ పెడితే ట్రాఫిక్ రీత్యా ఇబ్బందులు జరుగుతాయని...ఇక్కడ వైన్ షాప్ నిర్వహించకూడదని స్థానికులు నిర్వహించారు ఈ రోడ్డు చాలా రద్దీ అని ట్రాఫిక్ ఇబ్బందులు జరుగుతాయని అలాగే చుట్టుపక్కన కుటుంబాలు నివాసం ఉ ంటున్న ఫ్యామి ఉన్నాయని చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే ఉన్నారని ఇక్కడ వైన్ షాప్ పెట్టడం వల్ల వారు ఇబ్బంది పడతారని స్వచ్ఛందంగా వచ్చి ధర్నాలో పాల్గొన్నారు ... ఇక్కడ ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ వైన్ షాప్ నిర్వహించడంతో ముందు ముందు చర్య తీసుకుంటామని చెప్పారు ఈ కార్యక్రమంలో. అశోక్ కాలనీ లో నూతనంగా ఏర్పడుతున్న వైన్ షాప్ అడ్డుకున్న స్థానికులు.... ఈరోజు ఉదయం అశోక్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడుతున్న వైన్ షాప్ ను అశోక్ కలలో పెట్టకూడదని అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు .అశోక్ కాలనీ ప్రాంతంలో వైన్స్ నిర్వహించకూడదని స్థానికులు అభివృద్ధి కమిటీ అడ్డుకున్నారు.దేవాలయఅభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చి%శీ%త శ్రీనివాస్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మంద కృష్ణ రెడ్డి మాట్లాడుతూ అశోక కాలనీ ఆదర్శ కాలనీ అని మా కాలనీలో ఇలాంటి షాపులు ఉండకూడదని ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని .వైన్ షాప్ ఉండకూడదని కోరారు మెయిన్ రోడ్డు చాలా రద్దీ ప్రాంతమని ఇక్కడ ఇక్కడ వైన్ షాప్ పెడితే ట్రాఫిక్ రీత్యా ఇబ్బందులు జరుగుతాయని...ఇక్కడ వైన్ షాప్ నిర్వహించకూడదని స్థానికులు నిర్వహించారు ఈ రోడ్డు చాలా రద్దీ అని ట్రాఫిక్ ఇబ్బందులు జరుగుతాయని అలాగే చుట్టుపక్కన కుటుంబాలు నివాసం ఉ ంటున్న ఫ్యామి ఉన్నాయని చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే ఉన్నారని ఇక్కడ వైన్ షాప్ పెట్టడం వల్ల వారు ఇబ్బంది పడతారని స్వచ్ఛందంగా వచ్చి ధర్నాలో పాల్గొన్నారు ... ఇక్కడ ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ వైన్ షాప్ నిర్వహించడంతో ముందు ముందు చర్య తీసుకుంటామని చెప్పారు ఈ కార్యక్రమంలో. అశోక్ కాలనీ లో నూతనంగా ఏర్పడుతున్న వైన్ షాప్ అడ్డుకున్న స్థానికులు.... ఈరోజు ఉదయం అశోక్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడుతున్న వైన్ షాప్ ను అశోక్ కలలో పెట్టకూడదని అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు .అశోక్ కాలనీ ప్రాంతంలో వైన్స్ నిర్వహించకూడదని స్థానికులు అభివృద్ధి కమిటీ అడ్డుకున్నారు.దేవాలయఅభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చి%శీ%త శ్రీనివాస్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మంద కృష్ణ రెడ్డి మాట్లాడుతూ అశోక కాలనీ ఆదర్శ కాలనీ అని మా కాలనీలో ఇలాంటి షాపులు ఉండకూడదని ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని .వైన్ షాప్ ఉండకూడదని కోరారు మెయిన్ రోడ్డు చాలా రద్దీ ప్రాంతమని ఇక్కడ ఇక్కడ వైన్ షాప్ పెడితే ట్రాఫిక్ రీత్యా ఇబ్బందులు జరుగుతాయని...ఇక్కడ వైన్ షాప్ నిర్వహించకూడదని స్థానికులు నిర్వహించారు ఈ రోడ్డు చాలా రద్దీ అని ట్రాఫిక్ ఇబ్బందులు జరుగుతాయని అలాగే చుట్టుపక్కన కుటుంబాలు నివాసం ఉ ంటున్న ఫ్యామి ఉన్నాయని చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే ఉన్నారని ఇక్కడ వైన్ షాప్ పెట్టడం వల్ల వారు ఇబ్బంది పడతారని స్వచ్ఛందంగా వచ్చి ధర్నాలో పాల్గొన్నారు ... ఇక్కడ ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ వైన్ షాప్ నిర్వహించడంతో ముందు ముందు చర్య తీసుకుంటామని చెప్పారు ఈ కార్యక్రమంలో అశోక కాలనీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి బూర రాంచందర్ ఉపాధ్యక్షులు బొద్దిరెడ్డి భగవాన్ రెడ్డి, మల్లేశం మరియు దేవాలయ కమిటీ, కార్యదర్శి సరోత్తం రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ముందస్తు మేడారం జాతర కోసం కలెక్టర్ డీఎంహెచ్ఓ తో సమావేశం

ములుగు జిల్లా , నవంబర్ 8 (ఆకాంక్ష న్యూస్): ములుగు జిల్లాలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ దివాకర టిఎన్ మాట్లాడుతూ వైద్యశాఖ ముందస్తు ప్రణాళిక పై మేడారం జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అవసరమైతే బెడ్స్ సమకూర్చుకోవాలని చెప్పారు అత్యవసర సేవలకు108 ప్రభుత్వ వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు భక్తులకు ఎమర్జెన్సీ సేవలు వస్తే 108 అంబులెన్స్ లో ఏరియా హాస్పిటల్ కి తరలించాలని చెప్పారు ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి( %ణవీనూ%) గోపాల్ రావు తో కలిసి సమావేశం జరిపారు







# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా,, సత్య శారద

### - రైతులు పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలి.... కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్/పర్వతగిరి/నవంబర్ 08(ఆకాంక్ష న్యూస్):పర్వత గిరి మండలంలోని మాల్యా తండా,ఏనుగల్లు,చౌటపల్లి గ్రామాల్లో ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు? స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. భారీ వర్షాలకు నష్టపోయిన పంట వివరాలు ఆదివారంలోగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ రైతులను కోరారు. వ్యవసాయ అధికారులు పంట నష్టపోయిన ఏ ఒక్క రైతు వదలకుండా అర్హులైన రైతులందరి నష్ట వివరాలు రేపు సాయంత్రం లోగా నమోదు చేసి నివేదిక సమర్పించాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఐకెపి సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయి పౌరులుగా ఎదగాలంటే ఇంగ్లీష్ భాషలో ప్రావీణ్యం తప్పనిసరి

### -ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం - 5వ రోజు కార్యక్రమం

### - ఇ సి ఐ ఎల్ సైంటిస్ట్ కర్రె మల్లేశం






జనగామ జిల్లా, నవంబర్ 8 (ఆకాంక్ష న్యూస్): ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఐదవ రోజు సందర్భంగా, వాలంటీర్లకు లిమినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలి లో సైంటిస్ట్‌గా సేవలందిస్తున్న లిశ్రీ కర్రె మల్లేశం గారులి బోధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ శిబిరం ద్వారా లిశ్రమ యొక్క విలువను అర్థం చేసుకొని, లిలితమ వ్యక్తిగత అభివృద్ధితో పాటు లిలిసమాజ సేవా భావనలి పెంపొందించుకోవాలని సూచించారు. శిబిరం ద్వారా నేర్చుకున్న అనుభవాలు భవిష్యత్తులో వారిని లిమంచి పౌరులుగా, సమాజానికి సేవలు అందించే వ్యక్తులుగాలి తీర్చిదిద్దుతాయని అన్నారు. శ్రీ మల్లేశం గారు విద్యార్థులకు మాట్లాడుతూ, "సమాజాన్ని అర్థం చేసుకోవడం, సమాజానికి అవసరమైన సేవలు చేయడం విద్యార్థుల కర్తవ్యం" అని పేర్కొన్నారు. కుల, మత, ఆర్థిక, లింగ సమానత్వం వంటి అంశాలను లోతుగా అవగాహన చేసుకోవాలని సూచించారు. స్త్రీ-పురుష సమానత్వం, వరకట్న నిర్మూలన, మహిళా విద్యాభివృద్ధి, ఉద్యోగ స్వేచ్ఛ వంటి అంశాలపై విద్యార్థులు చైతన్యం పెంచాలని, మహిళలు అన్ని రంగాల్లో సమాన స్థానంపొందేలాకృషి చేయాలని పిలుపునిచ్చారు. తదుపరి ఆయన మాట్లాడుతూ, నేటి యుగంలో లిసైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంటర్నెట్, కంప్యూటర్ల ప్రాధాన్యంలి పెరిగిన నేపథ్యంలో, విద్యార్థులు తమ లిమాతృభాష తెలుగుతో పాటు లిలిఇంగ్లీష్ భాషలోనూ ప్రావీణ్యంలి సంపాదించుకోవడం అత్యంత అవసరమని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు మహానగరాల్లో చదివిన విద్యార్థులతో ఇంగ్లీష్‌లో పోటీ పడినప్పుడే, ప్రపంచ స్థాయిలో అవకాశాలు పొందగలరని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భవిష్యత్తులో లిజడ్జిలు, లాయర్లు, కలెక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగాలి ఎదిగి, సమాజానికి సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సరోజినీ నాయుడు, శ్రీమతి ఇందిరా గాంధీ వంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకొని, వారి విలువలను తమ జీవితాల్లో అవలంబించి లిమరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలనిలి విద్యార్థులకు పిలుపునిచ్చారు. తరువాత ఇంగ్లీష్ భాష ఎలా నేర్చుకోవాలి అని విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ లో మెళకువలు బోధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవి ప్రసాద్ అధ్యాపకులు కర్ణాకర్, బి జె వై ఎమ్ పట్టణ అధ్యక్షులు అనిల్, తోకల హరీష్ పాల్గొని వాలంటీర్స్ కి ఎగ్జామ్ పాడ్స్ అందించడం జరిగింది.మరియు వాలంటర్లు శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన - గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ చందర్ రెడ్డి



జనగాం, రఘునాథపల్లి , నవంబర్ 8 (ఆకాంక్ష న్యూస్) : రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లి( వీరారెడ్డి తండా) గ్రామానికి చెందిన గుగులోత్ మమతకు ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి 60 వేల రూపాయల చెక్కును అందించిన జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రేడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మేకల నరేందర్, గాదే మహేందర్ రెడ్డి, పేర్నే రవి కురుమ, తురుగొండ స్వామి,గౌరిగే రవి, లోనే శ్రవణ్,హొహొకడారి రవి, మధు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దొరల గడీలల్లో బందీ అయిన తెలంగాణకు రేవంత్ రెడ్డి పోరాటంతోనే విముక్తి

### -కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్, నారగోని స్వప్న-మురళీ గౌడ్

### -వరంగల్ చౌరస్తాలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



వరంగల్/నవంబర్ 08 (ఆకాంక్ష న్యూస్): కొండా దంపతుల ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 56వ జన్మదినం సందర్భంగా వరంగల్ చౌరస్తాలో వేడుకలు నిర్వహించడం జరిగింది నాయకులు గోపాల నవీన్ రాజ్ మరియు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షురాలు నారగోని స్వప్నమురళి గౌడ్ మాట్లాడుతూ నాడు ఆంధ్ర నాయకుల కబంధహస్తాల నుండి విముక్తి లభించిన తెలంగాణ దొరల గడీలో బందీ అయిందని, దొరల గడీలల్లో బందీ అయిన తెలంగాణకు రేవంత్ రెడ్డి పోరాట పటిమ వలనే విముక్తి లభించిందని అన్నారు, వరంగల్ మహిళా నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళీ గౌడ్ దంపతులు అన్నారు. ఈ సందర్భంగా కొండా అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ప్రజలకు పండ్లు పంపిణీ చేసి, కార్మికులకు దుప్పట్లను అందజేశారు.

# ఆరోగ్యం



## చికెన్ తినేవారికి షాకింగ్ న్యూస్..
## ఆ పార్ట్స్ తింటే చనిపోతారట!

ఆదివారం వచ్చిందంటే చాలు ప్రతి ఇంట్లో చికెన్ ఉండాల్సిందే. ఈ చికెన్ తక్కువ ధరకు లభించడంతో పాటు, ఆరోగ్యకరమైన ఫలితాలు ఇస్తుండడంతో పాటు రుచికరంగా ఉండడంతో చాలా మంది దీనిని తినడానికి ఇష్టపడతారు. కానీ చికెన్‌లోని కొన్ని భాగాలను తినడం వలన అనేక సమస్యలు వస్తాయని ఆరోగ్య చాలామంది ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అసలు చికెన్‌లో ఎలాంటి భాగాలు తినకూడదు, తింటే ఏమవుతుంది? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**చికెన్‌లో తినకూడని భాగాలు కోడి మెడ**

చాలామందికి కోడి మెడభాగాన్ని ఎంతో ఇష్టంగా తింటారు. కోడిలో ఎన్ని మంచి భాగాలు ఉన్నా కోడి మెడ భాగాన్ని కావాలని వేసుకొని మరీ తింటారు. కానీ ఈ భాగాన్ని తినడం చాలా ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ మెడ భాగంలో కోడి శోషరస వ్యవస్థ ఉంటుంది. ఈ వ్యవస్థ ద్వారా కోడి తన శరీరంలోని వ్యర్థాలను, బ్యాక్టీరియాలను బయటికి పంపుతుంది. ఆ భాగాన్ని తింటే అందులో ఉండిపోయిన బ్యాక్టీరియాలను మన శరీరంలోకి చేరే అవకాశం ఉంటుంది. అందుకే కోడి మెడభాగాన్ని తినకూడదని చెబుతుంటారు.

**కోడి తోక**

కోడి తోకను చాలా మంది పట్టించుకోకుండా తినేస్తారు. కానీ ఈ భాగంలో చాలా బ్యాక్టీరియాలు, హానికరమైన క్రీములు ఉండిపోతాయి. వాటిని ఎంత ఉడికించిన కూడా అవి నశించవు. ఈ క్రీములు శరీరంలోకి చేరి మనకు తీవ్రమైన హాని చేకూర్చే అవకాశం ఉంటుంది. అందుకే ఈ భాగాన్ని కూడా వదిలేయడం మేలు కోడి మొప్పలు

కోడి మొప్పలు తినడం కూడా ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని చెబుతుంటారు. ఈ మొప్పల్లో ఆహారం జీర్ణమయ్యే భాగాలు చాలా ఉంటాయి. ఈ భాగంలో కూడా చాలా ప్రమాదకరమైన క్రీములు, బ్యాక్టీరియాలు ఉంటాయి. ఇవి మన శరీరానికి చాలా హాని చేకూర్చే అవకాశం ఉంటుంది. అందుకే వీటిని తినడం చాలా ప్రమాదకరం.

కోడి ఊపిరితిత్తులు సాధారణంగా చాలా మంది కోడి ఊపిరితిత్తులు పడేస్తుంటారు. కానీ కొందరు మాత్రం వాటిని వదలకుండా తినేస్తారు. ఈ కోడి ఊపిరితిత్తుల్లో అత్యంత హానికారకమైన క్రీములు, బ్యాక్టీరియాలు ఉంటాయి. ఇవి తినడం వలన శరీరానికి చాలా తీవ్రమైన అనారోగ్య సమస్యలు కలిగే అవకాశం ఉంటుంది. అందుకే వాటిని తినడం మానేయండి. ఈసారి చికెన్ తినేటప్పుడు ఈ భాగాలను వదిలేసి తినడం మంచిది.

## హై ప్రొటీన్ స్ప్రౌట్ సలాడ్..

**ప్రస్తుతం అందరిలోనూ ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగింది. మన దగ్గర చాలామంది ఉదయాన్నే ఇడ్లీ,దోసె, బోండా, ఫ్రూట్స్‌తో తయారు చేసిన సలాడ్స్ వంటివి తింటుంటారు. అయితే శరీరం ఆరోగ్యంగా దృఢంగా ఉండాలంటే మాత్రం వాటికి బదులుగా మొలకెత్తిన గింజలు,విత్తనాలు,మరికొన్నింటితో తయారు చేసే స్ప్రౌట్ సలాడ్ చాలా ఉత్తమమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మొలకెత్తిన గింజల్లో అధిక మోతాదులో పోషకాలు, ఇతర మూలకాలు లభిస్తాయి. అనేక వ్యాధులను నియంత్రించే,బరువు తగ్గడానికి కూడా సహాయపడే స్ప్రౌట్ సలాడ్ ఎలా రెడీ చేసుకోవాలో ఇక్కడ చూడండి.**

స్ప్రౌట్ సలాడ్ తయారీకి కావాల్సిన పదార్థాలు -యోగర్ట్(పెరుగులో ఒక రకం) -తేనె -ఆలివ్ ఆయిల్ -నల్ల మిరియాలు -ఉల్లిపాయ -పచ్చిమిర్చి -చనా మొలకలు -నిమ్మరసం -పెసల మెలకలు

లెట్యూస్ ఆకులు -పచ్చి బఠాణీ -కీర దోసకాయ -దానిమ్మ -పిజ్జా సీజనింగ్ -ఉప్పు -వెల్లుల్లి .

స్ప్రౌట్ సలాడ్ తయారీ విధానం -ముందుగా ఒక బౌల్ లో 50 గ్రాముల యోగర్ట్(పెరుగులో మరో రకం) వేయండి. -అందులోనే 1 టేబుల్ స్పూన్ తేనె,1 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్, 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం, 1/8 టేబుల్ స్పూన్ నల్లమిరియాలు,తగినంత ఉప్పు వేసి కలపండి. -ఇందులోనే 1/4 టేబుల్ స్పూన్ పిజ్జాకు రుచిని పెంచడానికి ఉపయోగించే మసాలా దినుసులు, 1/2టీస్పూన్ కట్



చేసిన వెల్లుల్లి ముక్కలు వేసి మొత్తం అన్నీ కలిసేలా బాగా కలపాలి. -ఇప్పుడు ఓ పెద్ద బౌల్ లో ఉడకబెట్టిన పెసలు మొలకలు 70 గ్రాములు,చనా మొలకలు 70 గ్రాములు, ఉడికించిన పచ్చి బఠాణీలు 50 గ్రాములు, ఉల్లిపాయ ముక్కలు 50 గ్రాములు, కీర దోసకాయ ముక్కలు 60 గ్రాములు,దానిమ్మ 50 గ్రాములు, టమాటో 50 గ్రాములు,లెట్యూస్ ఆకులు 40 గ్రాములు, 1 టేబుల్ స్పూన్ పచ్చిమిర్చి ముక్కలు వేసి మొత్తం కలిసేలా కలుపుకోవాలి. -ఇందులోనే ఆల్రెడీ కలిపి ఉంచుకున్న యోగర్ట్ మిశ్రమాన్ని కూడావేసి కలపండి. హై ప్రొటీన్ మొలకల సలాడ్ రెడీ.

తెలుగు వంటలు



## బామ్మల కాలంనాటి నువ్వుల బర్ఫీ

ఇప్పుడైతే మనకు స్వీట్స్ తినాలనిపించినప్పుడు పరిగెత్తుకుంటూ వెళ్లి స్వీట్ షాప్ నుంచి తీసుకొని వచ్చేస్తున్నాం. కానీ ఒకప్పుడు మనకు స్వీట్స్ ఏది తినాలనిపించినా బామ్మలు, అమ్మమ్మల దగ్గరికి వెళ్లి నాకు ఇది చేసిపెట్టు అని చెప్పేవాళ్ళం. వాళ్ళు వాళ్లకు తెలిసిన పద్ధతిలో ఎంతో రుచికరంగా సులభంగా, ఆరోగ్యవంతంగా చేసి ఇచ్చేవాళ్ళు. అలాంటి వాటిలో ఒకటే నువ్వుల బర్ఫీ. ఇది చాలా మంది తమ బామ్మలతో చేయించుకొని తినే ఉంటారు. కానీ ఇప్పుడు చేసుకోవడం మాత్రం రాదు. అందుకే ఈ స్టోరీలో నువ్వుల బర్ఫీ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**నువ్వుల బర్ఫీ తయారీకి కావాల్సిన పదార్థాలు:**

నువ్వులు – 1 కప్పు పంచదార – 1 కప్పు ఒక కప్పు పాలు నెయ్యి – 2 టేబుల్ స్పూన్లు యాలకుల పొడి – 1/4 టీస్పూన్ నువ్వుల బర్ఫీ తయారీ విధానం: నువ్వుల బర్ఫీ తయారు చేసుకోవడం చాలా సులభం. చాలా సులభమైన పద్ధతిలో దీనిని ఎలా తయారుచేసుకోవాలంటే.. ముందుగా ఒక నాన్-స్టిక్ పాన్‌లో నువ్వులు వేసుకోవాలి. ఆ నువ్వులు గోధుమ రంగు వచ్చేంతవరకు బాగా వేయించుకొని, ఒక ప్లేట్‌లో తీసుకొని చల్లార్చుకోవాలి.

ఇప్పుడు మరొక పాన్‌లో పంచదార, నీరు వేసుకొని మరిగించుకోవాలి. పంచదార కరిగి పాకంలా మారే వరకు ఉడికించుకోవాలి. పాకం అయిపోయిన తరువాత ఆ పాకంలో నువ్వులు వేసుకోవాలి. అలాగే యాలకుల పొడి కూడా వేసుకొని బాగా కలుపుకోవాలి. అలాగే అందులో కొంచెం పాలు వేసుకొని మరోసారి కలుపుకోవాలి. పాలన్నీ పాకానికి పట్టుకున్న తరువాత అందులో రెండు టేబుల్ స్పూన్ల నెయ్యి వేసుకొని కలుపుకోవాలి. ఆ తరువాత ఆ నువ్వులను బర్ఫీ ఆకారంలో కోసుకొని పక్కన పెట్టుకోవాలి. అంతే బామ్మల కాలం నాటి ఎంతో రుచికరమైన, ఆరోగ్యవంతమైన నువ్వుల బర్ఫీ సిద్ధమైనట్లే.

## చిటికెలో కరకరలాడే ఆలూ ఫ్రై ఇలా చేసుకోండి
## నోట్లో వేసుకుంటే అమృతమే



పిల్లలకు ఆలూతో చేసిన ఏ వంటకమైన చాలా నచ్చుతుంది. వారు ఆ వంటకాన్ని ఎంతో ఇష్టంగాతింటూ ఉంటారు. అంత ఇష్టంగా తినే ఆలూ వంటకాల్లో ఆలూ ఫ్రై కూడా ఒకటి. ఒక్క సారి పిల్లలకు ఇది చేసి పెడితే లొట్టలేసుకుని మరీ తింటారు. ఒక్క ముక్క కూడా మిగల్చ రు. కానీ చాలా మంది తల్లులకు దీనిని ఎలా చేసుకోవాలో తెలియ దు. దానికి ఎలాంటి పదార్థాలు వినియోగించాలో కూడా అర్థం కాదు. అందుకే ఈ స్టోరీలో మేము ఆలూ ఫ్రై ఎలా చేసుకోవాలనేది పాయింట్ టు పాయింట్ వివరించాము. ఈ స్టోరీని పూర్తిగా చదివి ఆలూ ఫ్రై చేసుకోండి.

ఆలూ ఫ్రై తయారీకి కావాల్సిన పదార్థాలు బంగాళాదుంపలు – 4–5 ఎండు మిర్చి – 6 వెల్లుల్లి రెబ్బలు – 2–3 ఉల్లిపాయ – 1 కారం పొడి – 1/2 టీస్పూన్ కొత్తిమీర ఉప్పు – రుచికి తగినంత నూనె – వేయించుకోవడానికి తగినంత.ఆలూ ఫ్రై తయారీ విధానం బంగాళాదుంపలు శుభ్రంగా కడిగి, తొక్కలు తీసి చిన్న చిన్న ముక్కలుగా కోసి, నీటిలో కొద్ది సేపు నానబెట్టి, తరువాత నీరు పోసి తుడుచుకోవాలి. ఇలా చేయడం వల్ల బంగాళాదుంపలు కారకరలాడుతాయి. ఇప్పుడు ఒక కడాయి తీసుకొని అందులో ఫ్రై చేయడానికి సరిపడా నూనె పోసుకోవాలి. ఆ తరువాత అందులో బంగాళా దుంపలు వేసుకొని ఫ్రై చేసుకోవాలి. బంగాళా దుంపలు లేత బంగారు రంగులోకి మారే వరకు ఫ్రై చేసుకోవాలి. ఆ తరువాత బంగాళదుంపలను తీసుకొని ఓ గిన్నెలోకి వేసుకోవాలి. ఆ తరువాత అదే కడాయిలో కొద్దిగా నూనె వేసి అందులో వెల్లుల్లి రెబ్బలు, ఉల్లిపాయ ముక్కలను వేసి వేగించాలి. ఉల్లిపాయలు బంగారు రంగులోకి మారిన తర్వాత కారం పొడి, కొత్తిమీర, ఉప్పు వేసి బాగా కలపాలి. కావాలనుకుంటే కొంచెం మసాలా, ధనియాల పొడి కూడా వేసుకోవచ్చు. ఇది అదనపు రుచిని జోడిస్తాయి. కానీ పిల్లలు మసాలాలు ఇష్టపడరు కాబట్టి వేసుకోవడం వేసుకోకపోవడం మీ ఇష్టం. ఆ తరువాత ఆ ఫ్రైని ఒక బాక్సులో పెట్టి పిల్లకు ఇస్తే ఎంతో ఇష్టంగా తినేస్తారు.

# సినిమా న్యూస్



# యాడ్స్‌తో మహేష్ మేనకోడలు.. స్టన్నింగ్ సర్ ప్రైజ్

ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో స్టార్ కిడ్ లాంచ్‌కు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ బాబు మేనకోడలు, మంజుల కూతురు జాన్వీ స్వరూప్ హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతోందని రీసెంట్‌గా అఫీషియల్ న్యూస్ వచ్చేసింది. ఈ న్యూస్‌తో ఘట్టమనేని ఫ్యాన్స్, మూవీ లవర్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. అయితే, తన ఫస్ట్ మూవీ సెట్స్ మీదకు వెళ్లకముందే, జాన్వీ కెమెరా ముందు తన టాలెంట్ చూపించేయడం విశేషం. లేటెస్ట్ గా, ఈ స్టార్ కిడ్ ఒక ఫేమస్ జ్యువెలరీ బ్రాండ్ "కౌశిక్ గోల్డ్ అండ్ డైమండ్స్"కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. దీనికి సంబంధించిన యాడ్స్, ఫోటోషూట్స్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ యాడ్స్ చూస్తే.. ఇవి నార్మల్ కమర్షియల్స్‌లా లేవు. ఒక భారీ బడ్జెట్ సినిమా టీజర్‌ను తలపించేలా, చాలా రిచ్‌గా, రాయల్‌గా ప్లాన్ చేశారు. ముఖ్యంగా జాన్వీ లుక్స్ అదుర్స్ అనిపిస్తున్నాయి. ఒక యాడ్‌లో రాయల్ లెహంగాలో, డైమండ్ జ్యువెలరీలో.. మరో యాడ్‌లో పక్కా ట్రెడిషనల్ పట్టుచీర, టెంపుల్ గోల్డ్ జ్యువెలరీలో.. ఇలా రెండు వేరియేషన్స్‌లో జాన్వీ చాలా గ్రేస్‌ఫుల్‌గా, హీరోయిన్ మెటీరియల్‌లా కనిపిస్తున్నారు. అంతేకాదు, ఒక వెడ్డింగ్ కాన్సెప్ట్ యాడ్‌లో జాన్వీతో పాటు తన తల్లి మంజుల కూడా స్క్రీన్ షేర్ చేసుకోవడం మరో హైలైట్. కూతురిని పెళ్లికూతురిగా రెడీ చేస్తున్న తల్లిగా మంజుల కనిపించారు. ఈ తల్లీకూతుళ్ల కాంబో యాడ్‌కు స్పెషల్ అట్రాక్షన్ తెచ్చింది. వాళ్ల మధ్య కెమిస్ట్రీ చాలా నాచురల్‌గా వర్కవుట్ అయింది. నిజానికి జాన్వీకి కెమెరా కొత్తేమీ కాదు. గతంలో 'మనసుకు నచ్చింది' సినిమాలో చిన్న రోల్ చేసింది. కానీ, ఇలా ఒక బ్రాండ్‌కు ఫేస్‌గా మారి, ఫుల్ గ్లామర్‌తో, ప్రొఫెషనల్ యాక్టర్‌లా కనిపించడం ఇదే ఫస్ట్ టైమ్. తన డెబ్యూ మూవీకి ముందే.. ఈ యాడ్స్ ద్వారా కెమెరా ముందు ఎలా మెప్పించాలో ఫుల్ ప్రాక్టీస్ చేసేస్తోందన్నమాట. లుక్స్ పరంగా, కాన్ఫిడెన్స్ పరంగా జాన్వీ 100% రెడీ అని ఈ యాడ్స్ క్లారిటీ ఇచ్చేశాయి. రీసెంట్‌గా మంజుల చెప్పినట్టే.. జాన్వీ డెబ్యూ



మూవీకి సంబంధించిన డైరెక్టర్, ప్రొడక్షన్ బ్యానర్ అన్నీ లాక్ అయ్యాయట. త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానుంది. ఈ యాడ్స్‌తోనే ఇంత రచ్చ చేసిన జాన్వీ, ఇక సిల్వర్ స్క్రీన్ మీద ఎలా మెరుస్తుందో చూడాలని మహేష్ బాబు ఫ్యాన్స్, ఘట్టమనేని ఫ్యామిలీ ఫాలోవర్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.

# కృతిశెట్టి కెరీర్ ని మార్చే రిలీజ్ లతో!



టాలీవుడ్ లో కృతిశెట్టి కెరీర్ ఎలా సాగిందన్నది చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు అందం, అభినయంతో తిరుగులేని నాయికగా ఎదుగుతుందని భావించారు. కానీ సొగసరి కెరీర్ అందుకు భిన్నంగా సాగింది. తెలుగు అవకాశాలు తగ్గడంతో? తమిళ, మలయాళ చిత్రాలపై దృష్టి పెట్టింది. మాలీవుడ్ లో మాత్రం అమ్మడికి గ్రాండ్ లాంచింగ్ దక్కింది. గతేడాది రిలీజ్ అయిన ఏఆర్ ఎమ్‌తో మంచి విజయం అందుకుంది. ఆ సినిమా ఏకంగా అమ్మడిని 100 కోట్ల క్లబ్లో కూర్చోబెట్టింది. కానీ ఆ తర్వాత అక్కడే కొత్త అవకాశాలు అందుకోవడంలో మాత్రం వెనుకబడే ఉంది. హ్యాట్రిక్ స్టార్ సరసన! %-%ఏ ఆర్ ఎమ్%-% తర్వాత ఇంత వరకూ మళ్లీ మరో సినిమాకు సైన్ చేయలేదు. కోలీవుడ్ లో మాత్రం రెండు సినిమాలు చేస్తోంది. %-%కస్టడీ%-% తో తమిళ్ లో లాంచ్ అయినా? ఆశించిన ఫలితావ్వలేదు. దీంతో ఇదే ఏడాది %-%లవ్ ఇన్సురెన్స్%-% చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతుంది. ఇందులో ప్రదీప్ రంగనాద్ కు జోడీగా నటిస్తోంది. నయనతార గెస్ట్ అప్పిరియన్స్ ఇస్తుండగా విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. ప్రస్తుతం ప్రదీప్ రంగనాథ్ ఫుల్ ఫామ్ లో ఉన్నాడు. ఇప్పటికే విజయాలతో హ్యాట్రిక్ నమోదు చేసాడు.

సక్సెస్ అయితే కొత్త ఛాన్సులు: తమిళ నటుడైనా తెలుగులోనే యువ హీరోకి మంచి ఫాలోయింగ్ ఉంది. యూత్ ఫుల్ కాన్సెప్ట్ లతో యువతకు బాగా రీచ్ అయ్యాడు. దీంతో ఈ సినిమాపై బేబమ్మ కూడా చాలా ఆశలు పెట్టుకుంది. ఈ సినిమా అమ్మడికి రెండు భాషల్లోనూ కలిసొచ్చే చిత్రం. తెలుగులో హిట్ అందుకుని చాలా కాలమవుతుంది. ఇక్కడ మళ్లీ నటిగా బిజీ అవ్వాలని ఆశపడుతుంది. గత సినిమా ఫలితాలు ఎలా ఉన్నా? ఈ సినిమాతో ఎలాగైనా హిట్ అందుకుని బిజీ నాయికగా మారాలని చూస్తోంది. సక్సెస్ అయితే కోలీవుడ్ లోనూ అమ్మడికి మంచి ప్రోత్సాహం లభిస్తుంది.

స్టార్ లీగ్ లో ఛాన్స్ ఉందా: ఈ సినిమాతో పాటు కార్తీ సరసన %-%వా వాత్తయార్%-% లోనటిస్తోంది. ఈసినిమాపై కూడా అంచనాలు భారీగా ఉన్నాయి. అమ్మడి కిట్టీలో ఇదో బిగ్ ప్రాజెక్ట్ గా చెప్పొచ్చు. ఈ సినిమా విజయం సాధిస్తే అక్కడ స్టార్ హీరోలకు జోడీగా ఛాన్స్ వచ్చే అవకాశం ఉంది. ఆ రకంగా ఈ చిత్రం కూడా అమ్మడికి అక్కడ కీలకమనే చెప్పాలి. %-%లవ్ ఇన్సురెన్స్%-% కంపెనీ %-%వా వాత్తయార్%-% వచ్చే నెలలోనే ప్రేక్షకుల ముందుకొస్తున్నాయి. ఏడాది ముగింపు వేళ అమ్మడికి ఈ రెండు సిని మాలు ఏ మేర కలిసొస్తాయి? అన్నది చూడాలి. అలాగే %-%జెన్నీ%-% అనే మరో తమిళ చిత్రంలోనూ నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది.


# 18 ఏళ్ల బోయ్‌గా మారడానికి 40 ప్లస్ హీరో పాట్లు



ఏదైనా సాధించాలి అంటే పట్టుదల కావాలి. దానికి తోడు కఠినమైన శ్రమ, ప్రణాళిక చాలా కీలకం. అయితే వీటన్నిటికీ ప్రేరణ అనేది ముఖ్యం. తాను ఎంచుకున్న ఒక సినిమా అలాంటి ప్రేరణనిచ్చింది కాబట్టే ఏకంగా 22 కేజీల బరువు తగ్గానని చెప్పాడు యవహీరో శర్వానంద్(41). దాదాపు రెండేళ్ల క్రితం ఒక అరుదైన స్క్రిప్ట శర్వాను వెతుక్కుంటూ వచ్చింది. ఇందులో 18 ఏళ్ల యువ బైకర్ గా నటించాలి. దానికోసం అతడు చాలా బరువు తగ్గాల్సి ఉంటుంది. మేకోవర్ కోసం అతడు ఎంతదాకా అయినా వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. అప్పటికి తన ఏజ్ 39. బరువు 92 కేజీలు. ఆ తర్వాత వెయిట్ లాస్ జర్నీ ప్రారంభమైంది. రెండేళ్లలో ఏకంగా 22 కేజీలు తగ్గాడు. అంటే సుమారు 70కేజీలకు బరువు తగ్గాడు. ఈ ప్రయాణం కోసం తెల్లవారుఝామున 4.30కు నిద్ర లేచేవాడు. ఆ సమయంలో కేబీఆర్ పార్క్ లో జాగింగ్, ఆ తర్వాత కఠినమైన జిమ్ సెషన్స్, సాయంత్రం వాకింగ్ వంటి కఠినమైన నియమాలను పాటించాడు. రెండేళ్ల పాటు చాలా తీవ్రంగా శ్రమించాక దాదాపు 22 కేజీలు తగ్గాడు అంటే నెలకు కేజీ చొప్పున ప్రామాణికంగా బరువు తగ్గాడు. ఇప్పుడు తాను ఎంచుకున్న పాత్రకు ఇది సరిపోతుంది. ఒక నటుడు మేకోవర్ కోసం ఎంతగా శ్రమించాలో శర్వానంద్ ని చూస్తే అర్థం చేసుకోవచ్చు. అతడు 2019లో ఒకే జాను చిత్రీకరణ సమయంలో పెను ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. గాయం కారణంగా భుజానికి శస్త్ర చికిత్స జరిగింది. దీని నుంచి కోలుకోవడానికి కొన్ని నెలల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. ఆ సమయంలో బరువు అదుపు తప్పాడు. అదే పనిగా బరువు పెరిగాడు. ఏకంగా 92 కిలోలకు పెరిగాడు. దీంతో చాలా నిరాశ నిస్పృహలకు గురయ్యానని శర్వా చెప్పారు. నిజానికి శర్వానంద్ భోజన ప్రియుడు. మంచి ఆహారాన్ని శుచిగా భోంచేస్తాడు. కానీ నాలుక కట్టేసుకుని బరువు తగ్గడం కోసం కఠినంగా శ్రమించాడు. ఎంతో క్రమశిక్షణతో అనుకున్నది సాధించుకున్నానని చెప్పాడు. 18 ఏళ్ల బైకర్ గా కనిపించాలనే ఒకే ఒక్క ప్రేరణ దీని వెనక బలంగా పని చేసిందని శర్వానంద్ చెప్పారు.సినిమాతో పాటు తనకు కుమార్తె జన్మించిన సంగతి తెలిసిందే.పాపపుట్టిన తర్వాత తనబాధ్యత పెరిగింది. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనే స్పృహ కూడా పెరిగింది. కుటుంబం కోసం తాను ఇంతగా శ్రమించానని అంగీకరించాడు. కెరీర్ మ్యాటర్ కి వస్తే..ప్రస్తుతం నారినారినడుమ మురారి,భోగి చిత్రాలలో నటిస్తున్నాడు. బైకర్ డిసెంబర్ 6న విడుదల కానుంది. నారీ నారీ నడుమ మురారి వచ్చే ఏడాది విడుదలవుతుంది. ఎంతో మనసు పెట్టి, చాలా శ్రమించాడు కాబట్టి బైకర్ అతడికి బిగ్ బ్రేక్ నిస్తుందని ఆశిద్దాం.

# విమర్శించిన భామకు సెకెండ్ ఛాన్స్ ఉంటుందా?

బాలీవుడ్ నటి అనన్యా పాండే -లైగర్-తో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తొలి సినిమా డిజాస్టర్ కావడంతో? అమ్మడు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసింది. ఓ చెత్త సినిమాతో లాంచ్ అయి పెద్ద తప్పు చేసానని ఓపెన్ గానే అనేసింది. కెరీర్ లో ఎదుర్కొన్న చెత్త రివ్యూ- లైగర్ దే అంది. నిర్మాత కరణ్ జోహార్, తన తల్లి చెప్పడం వల్లే ఆ సినిమా చేసానని, లేదంటే నేనెందుకు నటిస్తానంటూ రుస రుసలాడింది. అప్పట్లో ఈ వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర దుమారానే రేపాయి. ఆమె తీరుపై నెటి జనులు మండి పడ్డారు. నటిగా తొలి సినిమా అవకాశం పూరి జగన్నాథ్ ఇవ్వడమేనా ఆయన చేసిన తప్పు? అంటూ అసహనం వ్యక్తం చేసారు. బాలీవుడ్ లో బిజీగానే: అమ్మడిలో ఫైరింగ్ యాంగిల్ చూసి మళ్లీ తెలుగు సినిమాలు చేస్తుందా? అన్న సందేహం వ్యక్తమైంది. అయితే తాజాగా అనన్యా పాండే టాలీవుడ్ పై తీరు మార్చుకున్నట్లు వార్తలొస్తున్నాయి. అనన్య మనసు మళ్లీ తెలుగు సినిమాలు కోరుకుంటున్నట్లు బాలీవుడ్ లో ప్రచారం మొదలైంది. హీరోయిన్ గా సరైన అవకాశం వస్తే నటించడానికి సిద్దంగా ఉన్నట్లు కథనాలొస్తున్నాయి. లైగర్ తర్వాత బాలీవుడ్ లో అనన్యా పాండే ఆరేడు సినిమాలు చేసింది. వాటిలో రెండు..మూడు చిత్రాలు బాగానే ఆడాయి. అప్పటి నుంచి బాలీవుడ్ లో అమ్మడికి కెరీర్ కి తిరుగు లేదు. ఆ రెండు రిలీజ్ ల తర్వాత టాలీవుడ్ లో: వరుస అవకాశాలతో మరింత బిజీ అయింది. ప్రస్తుతం హిందీలో తూ మేరీ మెయిన్ తేరా మెయిన్ తేరా తూ మేరీలో నటిస్తోంది. ఈ



సినిమా ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. అలాగే చాంద్ మేరీ దిల్ లోనూ నటిస్తోంది. ఈసినిమా ఆన్ సెట్స్ లో ఉంది. అయితే ఈ రెండు సినిమాల తర్వత అనన్యా పాండే మళ్లీ తెలుగు సినిమాలపై దృష్టి పెడుతుందని తెలుస్తోంది. కానీ విమర్శించిన నోరుకు మళ్లీ సెకెండ్ ఛాన్స్ అన్నది టాలీవుడ్ లో అంత సులభం కాదు. ఓ సినిమాలో అవకాశం కల్పించే ముందు తెలుగు దర్శక,నిర్మాతలు చాలా విషయాలు పరిగణలోకి తీసుకుంటారు. సెకెండ్ ఛాన్స్ కష్టమేనా? పూరి లా తొందరపడి ఛాన్స్ ఇవ్వరు. పూజాహెగ్డే సహా పలువురు భామలు టాలీవుడ్ లో అలాగే అవకాశాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తెలుగులో స్టార్ హీరో సరసన అవకాశం కోసం పూజాహెగ్డే చాలా కాలంగా ఎదురు చూస్తోంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com